మార్చి - 2017

# పరిశుద్ధత

ఆధ్యాత్మిక మాస పత్రిక


ప్రధాన సంపాదకులు :

**రెవ.డా॥ కె. జోసఫ్**

సర్క్యులేషన్ :

**సామ్రాట్ కొడవటికంటి**

చందా వివరాలు :

సంవత్సర చందా రూ. 200/-

పోషక చందా రూ. 1500/-

జీవితచందా రూ. 5000/-

చిరునామా :

ఎడిటర్, పరిశుద్ధత

పోస్ట్‌బాక్స్ నెం. 28, క్లౌపేట, 6వలైను

ఒంగోలు-523001, ప్రకాశంజిల్లా

ఫోన్: 08592-231281

సెల్ : 9704255416

బ్యాంక్ అకౌంట్ వివరాలు :

A/c Name: **K. Joseph**

A/c No.: **10957380353**

Bank: SBI Main Branch, Ongole

IFSC Code : SBIN0000890


## విషయసూచిక


| | | |
|---|---|---|
| సంపాదకీయం | ఎడిటర్ | 02 |
| బర్నబా | కొడవటికంటి | 03 |
| ఒకవేళ ఆయన రక్షింపక... | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 05 |
| బైబిలు ప్రాముఖ్యత | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 07 |
| కనాను దేశపు స్త్రీ | శ్రీమతి రేచల్ జోసఫ్ | 09 |
| కాపాడే దేవుడు | సాక్ష్యము | 10 |
| ఏడు సంఘాలు | బ్రదర్ కె. సామ్రాట్‌గారు | 12 |
| సైన్సు - బైబిలు | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 15 |
| ఇస్సాకు మామయ్య కథలు | రెవ.డా॥కె.జోసఫ్‌గారు | 16 |
| కత్తుల చెంచురామయ్య | సాక్ష్యము | 18 |
| లోకంతీరు | ఇమ్మానియేలు రాజేంద్ర | 20 |
| అక్షరయజ్ఞం - బైబిల్ క్విజ్ | శ్రీమతి కె.ప్రసన్న పరాక్రమ్‌గారు | 23 |



INDIA EVANGELISTIC & RELIEF FELLOWSHIP

EVANGELISM
- Church Planting
- Evangelistic Crusades
- Pastor's Seminars
- Youth Ministry
- T.V.Ministry
- Magazine Ministry
- Audio Ministry
- Jail & Prison Ministry
- IERF International Ministry
- Hanna Women Ministries

RELIEF
- Orphanage
- Child Development Centers
- Education (U.C.L.I. Schools)
- Widows & Lepers Care
- Medical Assistance
- Help in Natural Calamity
- Flood Relief
- Mobile Medical Ministry
- Children Care Ministry

# సంపాదకీయం.....



ప్రియ పరిశుద్ధత పాఠకులకు ప్రభువు నామమున శుభాభివందనములు.

ఫిబ్రవరి నెల పత్రిక రాలేదని కొంతమంది ఫోన్ చేసి అడిగారు. దయచేసి గమనించండి. మేము ముందుగా ప్రకటించిన ప్రకారము చందా కట్టని వారికి వరుస క్రమంలో పత్రిక నిలిపివేశాము, గత నెలలో 100 మందికి పత్రిక నిలిపివేసి ఆ పత్రికలను ఎప్పటి నుండో పత్రిక కావాలని అభ్యర్థిస్తున్న వారికి పంపిస్తున్నాము. ఒకవేళ మరలా మీకు పత్రిక కావాలంటే సంవత్సర చందా రూ.200/- కట్టి పొందవచ్చును. దేవుని పని కొరకు మీరు వెచ్చించే ప్రతి పైసా మీకు ఆశీర్వాదముగా మారుతుంది. మనం అంత్యకాలములో ఉన్నాము, దేవుని రాకడ అతి సమీపముగా ఉన్నది, ప్రపంచ పరిస్థితులన్నీ మారిపోతున్నాయి. ఇలాంటి సమయంలో దేవుని గురించి విరివిగా ప్రకటించాలి. కాబట్టి దేవుని సువార్త అనేకమందికి చేరునట్లుగా మీ వంతు సహాయము చేయవలసినదిగా ప్రభువు పేరట మిమ్మును కోరుచున్నాను.

పత్రికలో 'పాఠకుల పేజీ' ని ఉపయోగించుకొని చందాదారులు మీ కుటుంబ సభ్యుల యొక్క జన్మదిన శుభాకాంక్షలను పత్రికాముఖంగా తెలియజేయవచ్చును. చందా కట్టని వాళ్ళు, చందా కట్టటం ద్వారా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు. మీరు నెట్ బ్యాంకింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేయదలచినట్లయితే మా అకౌంట్ నంబర్‌కి ట్రాన్స్‌ఫర్ చెయ్యండి. K. Joseph, A/c No. 10957380353, SBI Main Branch, Ongole, IFSC Code SBIN0000890. మీరు ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేసినట్లయితే దయచేసి మాకు 9440217726 నంబర్‌కి ఫోన్ చేసి చెప్పండి లేదా మీ పేరు, పత్రిక అడ్రస్ లేబుల్ మీద మీ సీరియల్ నంబర్, ట్రాన్స్‌ఫర్ చేసిన మొత్తం SMS చెయ్యండి. చందాదారుల వివరాలను పత్రికా ముఖంగా ప్రచురిస్తున్నాము. ఒకవేళ మీరు చందా కట్టినప్పటికీ మీ పేరు చందాదారుల లిస్టులో లేనట్లయితే వెంటనే మాకు తెలియజేయండి. బైబిల్ క్విజ్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొని బైబిల్‌జ్ఞానం సంపాదించుకోవాలని కోరుతున్నాను. దేవుడు మిమ్మును సదాకాలము దీవించును గాక! ఆమెన్!

-ఎడిటర్

**K. Joseph, SBI Main Branch, Ongole**
**A/c No. 10957380353**

సీరియల్

# బర్నబా

## (అపొస్తలుడు రెండవభాగం)

10

- కొడవటికంటి

ఇప్పుడు పౌలు, బర్నబా లుస్త్రకి రాగానే వారిని బహు ప్రేమగా ఆదరించినది. మరునాడు పౌలు, బర్నబా ఆ పట్టణములోనికి వెళ్ళినప్పుడు ఉత్తరం వైపుగా బహు జన సమూహము వస్తూ పోతూ ఉండటం గమనించారు. ఒక పొట్టేలు మెడలో దండలు వేసి మేళాలతో తీసికొని వెళ్తున్నారు. అపొస్తలులు వారిని వెంబడించారు. అక్కడ ఒక దేవాలయములో తిరునాళ్ళ జరుగుతుంది.

ఆ రాత్రి భోజనం అయిన తర్వాత లోయి ఆ దేవాలయం కథ చెప్పింది. "ఆ దేవాలయమునకు ఉత్తరముగా ఉన్న చెరువు దాదాపు ఒక మైలు విస్తీర్ణం కలిగి వుంటుంది. పూర్వం ఆ చెరువు ప్రదేశమంతా నాగరికమైన పట్టణం ఉండేది. ఒకానొక దినమున దేవుళ్ళకు దేవుడైన ద్యుపతి, అతని కుమారుడైన హెర్కే శని ప్రభావం వలన తమ రెక్కలు పోగొట్టుకొని భూమి మీదకు వచ్చారు. వారు విశ్రాంతి తీసికోటానికి ఎన్నో యిండ్లలో ఆశ్రయము అడిగారు. కానీ ఎవరూ వారికి ఆతిథ్యం ఇవ్వలేదు. చివరికి ఒక చిన్న గుడిసెలోనికి తొంగి చూశారు. కృంగిపోయి కూర్చున్న ఒక వృద్ధుడు వారికి కనిపించాడు. అతను వీరిని చూడగానే సాదరంగా ఆహ్వానించి వారికి కనిపించాడు. అతను వీరిని చూడగానే సాదరంగా ఆహ్వానించి వారికి కూర్చోడానికి స్థలం చూపించాడు. అతని భార్య బోసిస్ అతిథులను ఆదరించి చల్లని తల్లివలె వారికున్న దాంట్లోనే తినటానికి పెట్టింది. ఆ దేవుళ్ళు వెళ్ళిపోయిన తర్వాత పెద్ద వరద వచ్చి వారికి ఆశ్రయమివ్వని ఆ పట్టణమంతా కొట్టుకొని పోయింది. అయితే వృద్ధుడైన ఫిలెమోను, అతని భార్య బొసిస్ మాత్రం ఆ వరద నుండి రక్షింపబడ్డారు. వారు నివశిస్తున్న ఆ చిన్న గుడిసెను ఇప్పుడు మీరు చూచిన ఆ అపురూపమైన దేవాలయముగాను, ఆ వృద్ధ దంపతులను ఆ దేవాలయమునకు అర్చకులుగా దీవించారు. ఈ సంఘటనను ఈ పట్టణంలోనే కాకుండా చుట్టుప్రక్కల గ్రామాలలో కూడ పాటలుగా పాడుకొంటారు" అని ముగిసింది.

పౌలు బర్నబా వైపు చూస్తూ " ఈ ఇతివృత్తాన్ని ప్రభువునకు పూర్వం నలభైమూడవ సంవత్సరంలో జన్మించిన ఓవిడ్ అనే రచయిత రచించాడు" అని అన్నాడు.

అప్పుడు యౌవనుడైన తిమోతి కలుగజేసుకొని "దేవుళ్ళు మనుష్యుల రూపంలో ఈ పట్టణంలో తిరిగిన ఆ పాట ఈ చుట్టుప్రక్కల అందరికి తెలుసు" అన్నాడు.

అయిదు రోజులు గడిచిపోయాయి. ప్రతిరోజు అపొస్తలులు ఆ దేవాలయమునకు ఎదురుగా ఉన్న మండపంలో విడిది చేసిన గ్రీకు యాత్రికులతో క్రీస్తును గురించి బోధిస్తుండేవారు. ప్రతిరోజు తను చెప్పే వాక్యం వినే బలహీనమైన పాదాలు కలిగిన బిక్షకుని పౌలు గమనిస్తుండే వాడు. అతను పౌలు నోట నుండి వెలువడే మాట ఎంతో విలువైనదిగా భావించి వింటున్నాడు. వాక్యం చెప్పటం ముగించిన తర్వాత ప్రభువైన యేసునందు విశ్వాసముంచిన వారు దగ్గరగా వస్తే ప్రార్ధన చేస్తాను అని పౌలు పిలుపునిచ్చారు. పదిమంది దాకా ముందుకు వచ్చారు. ఆ కుంటివాడు పౌలు దగ్గరగా రావటానికి ఎంతో కృషి చేస్తున్నాడు.

అది చూచిన పౌలు ఆ కుంటివాని దగ్గరకు వచ్చి తన కుడిచేతిని ఆ కుంటి వానివైపు చాపి "నీ పాదములు మోపి సరిగా నిలుపుము" అని హెబ్రీ భాషలో బిగ్గరగా చెప్పాడు. ఆ స్వరం పెద్ద బూరధ్వనివలె దూరంగా ఉన్న దేవాలయం వరకు వినిపించింది. అక్కడ హెబ్రీ భాష తెలిసిన వారు పౌలు, బర్నబా మాత్రమే. కొందరు ఆకాశంలో నుండి ఉరుము ఉరిమింది అన్నారు. కాని పౌలు చాచిన చేయి, ఆయన నోటి నుండి వచ్చిన మాట, ఆయన చాచిన చేతిలోని శక్తి వలన అయినట్లు ఆ అవిటివాని కాళ్ళు

బలమైనవిగా మారిపోయినవి. ఆకస్మికంగా జరిగిన ఈ మార్పుకు అతను తట్టుకోలేక అటూ ఇటూ గంతులు వేయసాగాడు.

ద్యుపతి దేవాలయ ఉత్సవాలలో ఆఖరి రోజున ఆ దేవుళ్ళు దర్శ మిస్తారని ఎదురు చూస్తున్న జనాంగం ఒక్కసారిగా ద్యుపతికి జైజై, హెర్మేకి జైజై అంటూ పెద్దగా అరుచుకుంటూ పౌలు, బర్నబాలను చుట్టుముట్టారు. అసలు ఏం జరిగిందో తెలియక గుడి వద్దకు అందరూ పరుగెత్తారు.

పౌలు, బర్నబాలు ఎటూ కదలటానికి వీలు లేకుండా జనం వారిని చుట్టుముట్టారు. ఇంతవరకు బర్నబా గ్రీకు మాట్లాడే ప్రజల మధ్య సేవ చేశారు. కాని ఇప్పుడు ఇక్కడ చుట్టుముట్టిన ప్రజలు లూకనియ భాషలో అరుస్తుంటే ఏమి అర్ధంకావటం లేదు.

ఇంతలో దేవాలయము వైపున ఉన్న ప్రజలు ఎవరికో దాని ఇస్తుంటే రెండు ఎడ్లను పూలదండలతో అలంకరించి, ఇంక కొన్ని దండలను దేవాలయ కాంతలు పట్టుకొని వస్తున్నారు. కొందరు పూజారులు పౌలుకి, బర్నబాకి సాష్టాంగ నమస్కారం చేస్తూ లూకనియ భాషలో మంత్రాలు చెపుతున్నారు. ఆ ఎడ్లను బలిస్థలము యొద్దకు నడిపించి బూరలు ఊదుతూ పౌలు, బర్నబాల యొద్దకు వచ్చారు. ఇద్దరు బలమైన వ్యక్తులు రెండు గండ్రగొడ్డళ్ళు పట్టుకుని ఆ ఎద్దుల యొద్ద నిలుచుని ఉన్నారు.

అప్పుడు బర్నబాకు రాత్రి లోయి చెప్పిన కథ గుర్తుకు వచ్చింది. "పౌలూ" అని అరిచి, "ఓవిడ్ వ్రాసిన కథ ప్రకారం వీళ్ళు మనల్ని దేవతలుగా భావించి బలి ఏర్పాట్లు చేస్తున్నారు" అని అరుస్తూ తన అంగీని పైనుండి క్రిందికి చించివేశాడు పౌలు కూడా అదే విధంగా తన అంగీని చించుకొని జన సమూహమును నెట్టుకుంటూ, బలిపశువుల వైపు పరుగెత్తి "ఆగండి, ఆగండి" అంటూ ఆ ఎడ్ల ముక్కు కున్న తాళ్ళు పట్టుకున్నాడు. కొంచెం ఎత్తుగా, వేదికలా ఉన్న చోటికి ఎక్కి, గ్రీకు భాషలో "అయ్యలారా, మీరెందు కిలా చేయుచున్నారు? మేము కూడా మీ స్వభావముగల మనుష్యులమే. మీరు ఈ వ్యర్థమైన వాటిని విడచిపెట్టి, ఆకాశమును, భూమిని, సముద్రమును వాటిలో నుండు సమస్తమును సృజించిన జీవముగల దేవుని వైపు తిరుగ వలెనని మీకు సువార్త ప్రకటించుచున్నాము" అన్నాడు పౌలు.

ఈ మాటలు అర్థమైన కొందరు శాంతించారు. కాని ఈ బలి కార్యక్రమము జరిగితే, ఈ ఆలయానికి, పూజారు లకు మంచిపేరు, ఆదాయము వస్తుందనే ఆశతో పూజా రులు బలి అర్పించటానికే బర్నబాని దేవుళ్ళకు దేవుడైన ద్యుపతి అని, పౌలుని ముఖ్య ప్రసంగీకుడైన హెర్మే అని జైకొట్ట నారంభించారు. అప్పుడు పౌలు ఆకాశము వైపు చూపిస్తూ బిగ్గరగా "ఆయన గతకాలంలో సమస్త జనులను తమ తమ మార్గములయందు నడువనిచ్చెను. అయినను, ఆయన ఆకాశము నుండి మీకు వర్షమును, ఫలవంతమైన ఋతువులను దయ చేయుచు, ఆహారమును అనుగ్రహిం చుచు, ఉల్లాసంతో మీ హృదయములను నింపుచూ, మేలు చేయుటచేత, తను గూర్చి సాక్ష్యము లేకుండా చేయలేదు" అంటూ ఆకాశము వైపు జనసమూహములకు సైగచేసి చూపుచు ముగించాడు. పౌలు ప్రసంగిస్తుంటే అందరికంటే ఎక్కువ ఆరాటపడి నవాడు దేవాలయ ముఖ్యపూజారి తిమెస్సు. చాలాకాలం క్రితం దేవుళ్ళు మనుష్యుల రూపంలో వచ్చి, ఇక్కడ దేవా లయం ఏర్పాటు చేశారన్న కథ పాతబడి పోయింది. ఈ రోజు ఈ కుంటివాని స్వస్థతతో మరలా ఈ పట్టణానికి, దేవాలయమునకు క్రొత్త ఊపిరి, ఎక్కువ ఆదాయం పెరుగుతుందని సంతోషించాడు. **(సశేషం)**


**మీరు బ్యాంక్ అకౌంట్ ద్వారా చందా పంపవలసిన బ్యాంక్ అకౌంట్ వివరాలు**

| | |
|---|---|
| **Name** | **: K. Joseph** |
| **A/c Number** | **: 10957380353** |
| **Bank** | **: State Bank of India Main Branch, Ongole** |
| **IFSC Code** | **: SBIN0000890** |

మీ చందాను నెట్‌బ్యాంకింగ్ ద్వారానే పంపాలి. చందా పంపిన తర్వాత 9440217726 కి ఫోన్ చేసి చెప్పాలి లేదా మీరు కట్టిన మొత్తము, ట్రాన్‌సాక్షన్ నంబరు మెసేజ్ చెయ్యాలి.

# ఒకవేళ ఆయన రక్షింపకపోయినను....

ఈ ప్రపంచంలో ఎన్నో మతాలున్నాయి, అన్నీ మతాలకు వారు పూజించుకోడానికి దేవుళ్ళు వుంటారు. కొన్ని మతాలకు ఒకే దేవుడుంటే, కొన్ని మతాలకి ఎక్కువమంది దేవుళ్ళుంటారు. ప్రపంచ జనాభాలోని దాదాపు ప్రతి ఒక్కరూ ఏదో ఒక దేవున్ని నమ్ముతారు. దేవున్ని నమ్మని వారు చాలా కొద్దిమంది మాత్రమే ఉంటారు. వారిని నాస్తికులు అంటారు. అయితే ఎవరికి వారు వాళ్ళు నమ్మే దేవుడి మీద విశ్వాసంలో చాలా వ్యత్యాసాలు ఉంటాయి. కొంతమంది పూర్తి విశ్వాసంతో నమ్ముతారు. కొంతమంది అవసరమైనప్పుడు నమ్ముతారు. 'దేవుడు' అంటే, కాపాడేవాడు, అవస రాలు తీర్చేవాడు, వరాలు ఇచ్చేవాడు అని ఎక్కువమంది గట్టిగా నమ్ముతారు. దేవుని వలన తమకు ఏదైనా మేలు జరిగిందని నమ్మితే కానుకగా కొంత ధనం ఇస్తారు లేదా ఏదైనా మేలు జరగాలని తమ ధనాన్ని ఇస్తారు. అంతే తప్ప గొప్ప గొప్ప త్యాగాలు చెయ్యటం, ప్రాణాలు ఇవ్వడం లాంటివి జరగటం చాలా అరుదు.

అయితే బైబిల్లో మనం చూచినట్లయితే కొంతమంది యౌవనస్తులు దేవుని ఆజ్ఞ నెరవేర్చటానికి ప్రాణాలు ఇవ్వడానికి సిద్ధపడటం చూస్తాము. దానియేలు గ్రంథము 3,4 అధ్యాయాలలో వ్రాయబడిన ఈ సంఘటన దేవుని పట్ల రోషముగా జీవించటానికి క్రైస్తవులందరూ ఈ సంఘటనను ఆదర్శంగా తీసుకోవలసినది. జరిగిన సంఘటన మనం పరిశీలించినట్లయితే, రాజైన నెబుకద్నెజరు ఒక ఆజ్ఞ జారీ చేశాడు. అదేమంటే, రాజు నిలువబెట్టించిన విగ్రహమునకు నిర్ధిష్ట సమయంలో వాయిద్యములు వాయింపగా ఆ దేశములోని ప్రజలంతా ఆ విగ్రహము ఉన్న వైపు తిరిగి దానికి సాష్టాంగ నమస్కారం చేయాలి. ఎవరైతే సాష్టాంగ నమస్కారం చేయరో వారు మండుతున్న అగ్నిగుండములో పడవేయబడతారు అన్నదే ఆ ఆజ్ఞ సారాంశం.

యూదా రాజు యెహోయాకీము పరిపాలిస్తున్నప్పుడు బబులోను రాజైన నెబుకద్నెజరు యెరూషలేము మీదికి దండెత్తి వచ్చి, దానిని ముట్టడించి, ఓడించి అందలి వస్తువులను, రాజవంశములోని తత్త్వజ్ఞానము తెలిసిన కొంత మందిని తనతో పాటు బబులోను తీసుకొని వెళ్తాడు. వారిలో ముఖ్యులు దానియేలు, హనన్యా, మిషాయేలు, అజర్యా. వీరు అత్యంత ప్రజ్ఞాపాటవాలు కలిగిన వ్యక్తులుగా గుర్తింపబడి రాచకార్యములు విచారించుటకు నియమింపబడతారు. వీరు బబులోనుకు కొనిపోబడిన తర్వాత వారి పేర్లు మార్చబడతాయి, దానియేలుకు బెల్తెషాజరు అని, హనన్యాకు షద్రకు అని, మిషాయేలుకు మేషాకు అని, అజర్యాకు అబేద్నెగో అని పేర్లు పెడతారు.

రాజైన నెబుకద్నెజరు తాను నిలువబెట్టించిన బంగారు ప్రతిమకు దేశంలోని ప్రతి ఒక్కరూ సాష్టాంగ నమస్కారము చేయాలన్న ఆజ్ఞను షద్రకు, మేషాకు, అబేద్నెగో అను యౌవనస్తులు పాటించటం లేదన్న ఫిర్యాదు మేరకు రాజు దగ్గరకు తీసుకురాబడతారు. అప్పుడు రాజు వాళ్ళని అడుగుతాడు 'నేను నిలువబెట్టించిన విగ్రహమునకు మీకు నమస్కరించటం లేదని నాకు తెలిసింది, నిజమేనా? వాయిద్యములు వాయించే సమయంలో మీరు విగ్రహమునకు సాగిలపడి నమస్కరించుటకు సిద్ధంగా ఉన్నారా సరే, లేదంటే మండుచున్న వేడిమిగల అగ్నిగుండములో పడద్రోయబడుదురు' అని హెచ్చరిస్తాడు. అప్పుడు షద్రకు, మేషాకు, అబేద్నెగో అను వారు రాజుతో 'నెబుకద్నెజరూ, యిందును గూర్చి నీకు ప్రత్యుత్తరమియ్యవలెనన్న చింత మాకు లేదు. మేము సేవించుచున్న దేవుడు మండుచున్న వేడిమిగల ఈ అగ్నిగుండములో నుండి మమ్మును తప్పించి రక్షించుటకు సమర్థుడు. మరియు నీ వశమున పడకుండా ఆయన మమ్మును రక్షించును. **ఒకవేళ ఆయన రక్షింపకపోయినను** రాజా, నీ దేవతలను మేము పూజింపమనియు, నీవు నిలువబెట్టించిన బంగారు ప్రతిమకు నమస్కరింపమనియు తెలిసికొనుము' అని సమాధానం చెప్పారు.

ఇక్కడ మనం కొన్ని విషయాలు పరిశీలిద్దాము. షద్రకు,


మేషాకు, అబేద్నగో అను ముగ్గురు యౌవనస్తులు యూదా దేశము నుండి బబులోను దేశమునకు బానిసలుగా తీసుకు రాబడ్డారు. అంటే వాళ్ళు బబులోను దేశ పౌరులు కారు. వాళ్ళకి ఎలాంటి హక్కులు ఉండవు. రాజాజ్ఞను ఎట్టి పరిస్థితుల్లోను పాటించి తీరవలసిందే. అయితే వాళ్ళు రాజుతో మాట్లాడిన తీరు చూస్తే, అది వాళ్ళ ధైర్యానికి నిదర్శనం. మరి వాళ్ళకి అంత ధైర్యం ఎక్కడి నుండి వచ్చింది? అది వాళ్ళు సేవించే దేవుడైన యెహోవాను బట్టి వచ్చింది. ఈ లోకంలో ఎవరైన ఒక వ్యక్తి చాలా ధైర్యంగా ఉన్నాడంటే అది వారి యొక్క ధనమును చూసు కొనో, పలుకుబడిని చూసుకొనో, రాజకీయ నాయకుల అండదండలు చూసుకొనో చాలా ధైర్యంగా ఉంటారు. ఈ లోకానుసారముగా ఎవరైనా ఇంకొకరిని ప్రేమిస్తే వాళ్ళకోసం చనిపోవడం మనకు తెలుసు. కాని కనబడని దేవున్నిబట్టి చావుకు తెగించేటంత ధైర్యం రావాలంటే ఆ దేవున్ని ఎంతగానో ప్రేమించాలి, ఆరాధించాలి. ఆ ముగ్గురు యౌవనస్తులు రాజుతో మాట్లాడిన తీరునుబట్టి వాళ్ళు దేవుని పట్ల ఎంత రోషము గలిగి ఉన్నారో మనకు అర్థం అవుతుంది. వాళ్ళ ముందు రెండు ఆజ్ఞలు ఉన్నాయి. ఒకటి విగ్రహారాధన చేయకూడదన్న దేవుని ఆజ్ఞ, రెండవది విగ్రహారాధన చేయమన్న రాజు ఆజ్ఞ. ఈ రెండు ఆజ్ఞలలో ఒక దానిని వీళ్ళు ఇప్పుడు తప్పక పాటించాలి. దేవుని ఆజ్ఞ ధిక్కరిస్తే మరణశిక్ష వెంటనే రాకపోవచ్చు, రాజు ఆజ్ఞ ధిక్కరిస్తే మాత్రం వెంటనే మరణశిక్ష. అయినా సరే, దేవుని వైపే మొగ్గు చూపించారు. అదంతా వాళ్ళకి ఆ క్షణంలో దేవుడు ఇచ్చిన ధైర్యం కాదు. దేవునిపై వాళ్ళు చిన్నప్పటి నుండి పెంచుకున్న నమ్మకం. దేవుని కోసం ఏమైనా చెయ్యాలి అన్న మానసిక సిద్ధపాటు వాళ్ళని దేవుని కోసం చావుకైనా తెగించేలా చేసింది.

ప్రతి ఒక్కరి జీవితంలో దేవుని సంబంధంగా, ఈ లోక సంబంధంగా రెండు ఆజ్ఞలు తప్పని సరిగా ఉంటాయి. మనం ఏ ఆజ్ఞ వైపు మొగ్గు చూపుతున్నామో, దాన్నిబట్టి మన జీవితం ఉంటుంది. ఎవడును దేవునికిని, సిరికిని దాసుడుగా ఉండనేరడు అని యేసుప్రభువు చెప్పాడు. అయితే ఎంతమంది దేవునికి దాసులుగా ఉంటున్నారు, ఎంతమంది డబ్బుకి దాసులుగా ఉంటున్నారు అన్నది దేవుడికి తెలుసు. ఈ లోకంలో బ్రతకటానికి డబ్బు చాలా అవసరం. డబ్బు లేకపోతే చస్తాం అనుకుంటారు. ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలము అని దేవుడు చెప్తున్నాడు. మరి మనిషి ఎటువైపు మొగ్గుచూపుతాడు. రాజాజ్ఞ ధిక్కరిస్తే చస్తామని తెలిసీ కూడా వాళ్ళు దేవుని వైపు మొగ్గు చూపినట్లు, డబ్బు లేకపోతే చస్తాము అని తెలిసీ కూడా మనం దేవుని వైపు మొగ్గు చూపగలమా? మనం దేవుడిని ఎంత ప్రేమిస్తున్నామో, ఎంతగా నమ్ముతున్నామో దాన్నిబట్టి మనకు ధైర్యం వస్తుంది. రాజును సైతం లెక్క చెయ్యని షద్రక్, మేషాక్, అబేద్నెగోల యొక్క ధైర్యం ఆ దేశాన్నే మార్చేసింది. ఆ దేశమంతా దేవుడు మహిమపరచబడ్డాడు.

ఒక ధనవంతుడైన యౌవనస్తునితో యేసుప్రభువు 'నీకు కలిగినవి అమ్మి బీదలకు ఇచ్చి, నన్ను వెంబడించు' అన్నప్పుడు అతనికి ధైర్యం చాల్లేదు. అందుకే దేవుడినే వదిలేశాడు (మత్తయి 19:16-22). డబ్బు మనిషిని దేవుని నుండి దూరం చేస్తుంది. డబ్బుని ప్రేమిస్తే, భయము, పిరికితనం ఆవహిస్తుంది. దేవుడిని ప్రేమిస్తే గుండెలనిండా ధైర్యం నింపబడుతుంది. బాలుడైన దావీదు సింహాన్ని, ఎలుగుబంటిని, గొల్యాతుని చంపగలిగాడు అంటే, అది అతని బలాన్నిబట్టి కాక, దేవునియందలి ధైర్యాన్నిబట్టే.

మనం దేవున్ని నమ్మేది ఆయన మన అవసరాలు తీరుస్తాడని, పోషిస్తాడని, స్వస్థపరుస్తాడని, కాపాడతాడని, సహాయపడతాడని, రక్షిస్తాడని, కేవలం అందుకే దేవుని నమ్ముకుంటాము. ఒకవేళ మనం అనుకున్నవన్నీ ఆయన చేయకపోయినా సరే, దేవుని కోసం నిలబడతామా? అంత ధైర్యం మనకి వుంటుందా? మనం ఈ లోకంలో జీవించాలంటే కావల్సింది డబ్బు కాదు, దేవుని వలన వచ్చే ధైర్యంతో.

మనం ఈ లోకంలో ఎలా జీవిస్తున్నాము? అనుక్షణం భయంతో, పిరికితనంతో జీవిస్తున్నామా? అయితే మన జీవితంలో దేవుడు లేనట్లే. దేవున్ని మనం హృదయ పూర్వకంగా నమ్మితే, ప్రేమిస్తే దేవుడు మన జీవితంలో ఉంటాడు. అప్పుడు ఈ భూమ్మీద దేనికి భయపడకుండా జీవించగలిగేటంత ధైర్యం మనకు వస్తుంది.



# బైబిలు ప్రాముఖ్యత

**(Importance of the Bible)**

సేకరణ: రెవ.డా॥ కె.జోసఫ్

13. పుష్టికరమైన ఆత్మీయ ఆహారము వాక్యధ్యానములో వస్తుంది. రక్షణ విషయంలో ఎదుగుదలకు వాక్యమను పాలు ఎంతయినా అవసరము. 1పేతురు 2:1–3 "క్రొత్తగా జన్మించిన శిశువులను పోలిన వారై, నిర్మలమైన వాక్యమను పాల వలన రక్షణ విషయములో ఎదుగు నిమిత్తము, ఆ పాలను అపేక్షించండి".

ఈ విధముగా చెప్పుకుంటూ పోతే ఇంకా అనేక ధృడమైన కారణాలు ఉంటాయి. ఏది ఏమైనప్పటికీ దైవ వాక్యము మన అనుదిన ఆత్మీయ జీవితమునకు ఎంతైన శక్తినను(గ్రహించి ఆత్మీయ జయజీవితమునకు దోహదకరము.

ఈ నిత్యజీవజలమైన బైబిల్‌ను మనము తప్పక ధ్యానించ వలెను. ఈ దేవుని వాక్యం ఎన్నో జీవిత సమస్యలకు జవాబు నిస్తుంది. మానవజాతికి నిజమైన ప్రేమగలిగిన స్నేహితుడైన యేసుక్రీస్తును పరిచయం చేస్తుంది. దాసుని స్వరూపమును ధరించుకొని, దేవుడైయుండి తన్ను తాను రిక్తునిగా చేసుకొని సిలువ మరణము పొందునంతగా విధేయత చూపిన ఆయన, తన మూడన్నర సంవత్సరాల సేవా కాలములో రాత్రనక పగలనక సువార్త ప్రకటించి కార్యసిద్ధితో "నీ చిత్తమే జరుగును గాక" అని తన ప్రశస్త పరిశుద్ధ రక్తమును చిందించి శరీర మందు నలుగగొట్టబడి, మన ఆత్మలకు రక్షణ, శరీరమునకు స్వస్థత దయచేసి మరణ పునరుత్తానముల ద్వారా మనకు పాప విమోచన, పునరుత్థానము దయచేసి ఆయన దేనికి శిల్పియు, నిర్మాణకుడనై యున్నాడో అట్టి పట్టణంలో తండ్రితో సహ వసించు భాగమును కలిగించిన ఆ యేసయ్య పూర్తి వృత్తాంతమును ఈ నిత్యజీవ జలములో తెలుసుకుంటాం.

ఈ దినాలలో చాలామంది క్రైస్తవులు జీవ గ్రంథమును జీవితంలో ఒకసారైనా తెరువని వారున్నారంటే ఆశ్చర్యపడ వలసిన అవసరంలేదు. బైబిల్‌ను చేతితో పట్టుకొని వీధిలో నడవడానికి సిగ్గుపడతారు. సంఘములో నోరు తెరచి పది మందిలో చదవడానికి సిగ్గుపడతారు. చాలామంది క్రైస్తవులకు ఇందులో 66 పుస్తకములున్నవని తెలియదు. పుస్తకముల క్రమము తెలియక తికమక పడే అనేకమంది క్రైస్తవులనబడే స్నేహితులు నాకు తెలుసు. ఈ క్రమము తెలుసుకొంటేనే పరలోకరాజ్యములోనికి ప్రవేశిస్తాము అని నేను అనను. అయితే క్రైస్తవులమైన మనము ఏ పుస్తకము ఏమి చెపుతుందో తెలుసుకుంటే కష్ట సమయాలలో మనలను ఊరటపరచే ఆ వాక్యభాగములను మనం పఠించవచ్చు కదా! సాధారణ సంఘ సభ్యులు మాత్రమే కాదు సంఘ నాయకులనబడే అనేకమంది ప్రసంగీకులు కూడా బైబిల్ ద్వారా మనకు వెచ్చించే సమయం చాలా తక్కువ. ఎందుకంటే అవిరామంగా దేవుని పని చేస్తున్నామంటారు. మనం దేవుని పేరట ఇతరులతో గడిపే సమయం కంటే దేవునితో ముఖాముఖిగా గడిపే సమయమే దేవునికి ఇష్టం. లాజరు సహోదరి మరియను 'ఉత్తమమైనది' కోరుకున్నదని యేసయ్య చెప్పటం మనం జ్ఞాపకం చేసుకోవచ్చు. ఈ లోకంలో జరిగే విషయాలు తెలుసుకోవాలని, వాటిని గురించి చదవాలని అనేకమంది దినపత్రికలు, వారపత్రికలు, నవలలకు ఎంతో ధనం, సమయం వెచ్చిస్తారు. అయితే బైబిల్ చదవటానికి.....?

క్రైస్తవ ఆధ్యాత్మిక జీవితానికి బైబిల్ పఠనం ఎంతో అవసరం. బైబిలును గురించి మహామేధావులు ఈ విధంగా వర్ణించారు

"బైబిలు దేవుడు మానవులకు ఇచ్చిన గొప్ప వరం. దేవుని ద్వారా వచ్చు ప్రతి ఆశీర్వాదము ఇందు పొందుపరచబడి ఉంది" – అబ్రహాంలింకన్,

"బైబిల్ వట్టి పుస్తకం కాదు, అది జీవము, శక్తి కలిగి తన్ను వ్యతిరేకించు వారిని జయించగలిగిన గ్రంథం" – నెపోలియన్,

"చరిత్రలోనైనా అబద్ధం చోటు చేసుకోవచ్చు కాని బైబిల్

ఒక స్వచ్ఛమైన చరిత్రను చాటుతుంది" – సర్ ఐజక్‌న్యూటన్ "దేవుడు, దేవుని వాక్యము లేకుండా ప్రజాపాలన చాలా కష్టతరం" – జార్జివాషింగ్టన్‌లు వర్ణించారు.

15 సం॥ల మేరిజోన్స్ "నా జీవితంలో బైబిల్‌ను తప్ప మరిదేన్ని కోరుకొను" అనే పట్టుదలతో దాదాపు ఆరు సం॥లు కష్టపడి డబ్బు దాచుకొని, కొన్ని మైళ్ళ ఒంటరిగా నడచి వెళ్ళి బైబిల్ కొనుక్కుంది.

ప్రతి వ్యక్తి బైబిల్ ప్రకారం జీవించటం, బైబిల్ చదువుతూ ఆధ్యాత్మిక విలువలు నేర్చుకుంటూ, మన మనస్సులను పవిత్రంగా, మనస్సాక్షిని నిష్కళంకముగా ఉంచుకొనుటకు నేర్చుకొనవలసిన అవసరత ఈ అంత్య దినాలలో ఎంతయినా ఉంది.

అవును, బైబిల్ పాఠములు, ప్రసంగములు, క్రైస్తవ మాసపత్రికలు, సాక్ష్యములు మరియు ఇతర ఆధ్యాత్మిక ప్రచురణలు చదువుట ద్వారా కొంతలో కొంతయినా ఆత్మీయ మేలులు పొందుతాము అనే విషయం ఒప్పుకుంటాను. అయితే అనుదిన పఠనము కొరకు చిన్న చిన్న పుస్తకాలు అచ్చువేయబడుచున్నవి. వివిధ క్రైస్తవ ప్రచురణలలో ప్రకటనల ద్వారా వాటి సంఖ్య కూడా వృద్ధి చెందుతుంది. ఇవీ మంచివే కాని మన ఆధ్యాత్మిక ఎదుగుదలకు బైబిలు అన్నింటికన్నా వాడియైన ఎటువంటి ఖడ్గముకంటే పదునైనది. ఆ పరిశుద్ధ గ్రంథమును వ్యక్తిగతంగా చదివితే, ప్రార్థనతో చదువుట ప్రారంభిస్తే, ప్రభువా నీ వాక్యముతో నాతో మాట్లాడయ్యా అని వినయంగా ప్రార్థిస్తే ఆ మెల్లనైన మధురమైన ఆయన స్వరం ఎంతో ఎంతెంతో ఆత్మీయ మేలులను ఇస్తుంది. ఆయన పలికే ప్రతి మాట జీవాన్ని, వెలుగుని జీవితానికి ఇస్తుంది. ఇది ప్రతి వ్యక్తికి అవసరమైన, వ్యక్తిగతమైన స్పర్శ. ఇది మన రాతి హృదయాన్ని స్పందించే బలమైన దేవుని స్పర్శ.

బైబిల్ ధ్యానం దైనందిన జీవితములో ఒక భాగముగా ఉండాలి. ధ్యానమే కాదు వాటిని అనుసరించి నడుచుకోవాలి. జార్జిముల్లర్‌గారు పేరు ఇప్పటికీ మన క్రైస్తవులలో వినని వారుండరు. ఆయన "విశ్వాసము"నకు మారుపేరు అని నేనంటుంటాను. ఆయన ఇంగ్లాండు దేశంలో బ్రిస్టల్ అనే పట్టణంలో ప్రార్థన, విశ్వాసపు పునాదుల మీద తన అనాథ శరణాలయమును నడిపించాడు. ఆయన తన 69వ యేట ఏమన్నాడంటే "పదిమందికి ఉపయోగపడే ఈ మంచిపనిలో నేను సంతోషంగా ఉన్నానంటే దానికి ఒకే ఒక కారణం – నేను పరిశుద్ధ గ్రంథమును ప్రేమించడమే. ప్రార్థనా పూరిత మనస్సుతో ఈ బైబిల్‌ను అంతా సంవత్సరానికి నాలుగు సార్లు చదవడం నా అలవాటు. చదివి దానిని నా హృదయానికి అన్వయించుకొని నా జీవితంలో అనుసరిస్తు న్నాను. ఈ అరవై తొమ్మిది సంవత్సరాలుగా నేను సంతో షంగా, సంతోషంగా, సంతోషంగా ఉన్నాను" అన్నాడు.

బైబిలు చదివి అర్థం చేసుకోవడం కష్టమే. కొన్ని భాగాలను సందర్భం తెలిసి ఉండాలి. వ్రాసిన కాలము తెలిసి యుండాలి. అలాంటి తెలియని సందర్భాలలో బైబిల్ రీడర్సును, సంఘ కాపరిని, తల్లిదండ్రులని అడిగి తెలిసుకొవడం మంచిది. మీకు జ్ఞాపకం ఉందా అపోస్తులుల కార్యములు 8:25 నుండి ఇథియోపీయుల రాణియైన కందాకే, మంత్రియైన నపుంస కుడు యెరూషలేము నుండి తన రథము మీద తిరిగి వెళుతూ యెషయా గ్రంథము చదువుతుంటాడు. అప్పుడు ఆత్మచే ప్రేరేపింపబడిన ఫిలిప్పు అతనిని చేరి "నీవు చదువుచున్నది గ్రహించుచున్నావా?" అని అడిగినపుడు "ఎవడైనను త్రోవచూపకంటే నేనేలాగు గ్రహింపగలను" అనగా ఫిలిప్పు రథమెక్కి దారిలో ఆ మంత్రికి, అతని ప్రశ్నలకు విపులంగా సమాధానం చెపుతూ కృపను గూర్చి ప్రకటించెను. ఇలా వాక్యమును విపులీకరించడం ద్వారా ఆ మంత్రికి రక్షణ, సంతోషము కలిగెను (అంతట ఫిలిప్పు అతనికి బాప్తిస్మ మిచ్చెను. మంత్రి సంతోషించుచు తన త్రోవను వెళ్ళెను అపో.కార్య 8:39).

కాబట్టి మనమిక్కడ తెలిసికొనిన విషయం ఏమంటే వాక్యాన్ని అర్థం చేసుకొనుచు చదవాలి. దానికి అవసరమైన నిఘంటువులు, ఆత్మీయమైన వ్యాఖ్యానములు లాంటివి ప్రతి గృహములో ఉండడం అవసరం. పెద్దపెద్ద భవనాలు కట్టుకొంటాం, అందులో ప్రార్థనా గది ఉందా? దినపత్రిక లకు, వారపత్రిక, పక్షపత్రిక, మాసపత్రికలకు చందాదారు లుగా ఉంటాం. గృహమును అలంకరించటానికి ఎంతో వ్యయం చేస్తాం కాని కుటుంబములో రెఫరెన్సు బైబిల్, బైబిల్ నిఘంటవు ఉన్నాయా? మనలను మనమే పరీక్షించు కొందాం.

**(సశేషం)**

స్త్రీల విభాగము

# కనాను దేశపు స్త్రీ



శ్రీమతి కె. రేచల్ జోసఫ్,
హన్నా ఉమెన్స్ ప్రెసిడెంట్

యేసు అక్కడ నుండి బయలుదేరి తూరు సీదోనుల ప్రాంతములకు వెళ్ళగా ఇదిగో ఆ ప్రాంతముల నుండి కనాను స్త్రీ ఒకతె వచ్చి ప్రభువా దావీదు కుమారుడా నన్ను కరుణింపుము, నా కుమార్తె దయ్యము పట్టి బహు బాధ పడుచున్నదని కేకలు వేసెను (మత్తయి 15:21-28) వరకు.

కనాను స్త్రీ భయంకరమైన విగ్రహారాధన, బొమ్మలకు బలి అర్పించిన జాతి నుండి వచ్చిన స్త్రీ. నిజదేవుడైన యేసయ్యను ఆశ్రయించి ఆయన చేత ప్రశంసించబడినది. ప్రభువు దగ్గరకు వచ్చి ఆయనచే మెప్పు పొందిన ఈ స్త్రీలోని కొన్ని మంచి సుగుణములను ధ్యానించుకొందాము.

**1. ఆయన ప్రభువని నమ్మినది :**

ప్రభువా దావీదు కుమారుడా నన్ను కరుణింపుము అని కేకలు వేసెను (మత్తయి 15:22). కుమార్తెకు దయ్యము పట్టినందున వచ్చిన స్త్రీ ఆయన ప్రభువని, తప్పకుండ ఆయన దయ్యమును వెళ్ళగొడ్తాడని నమ్మింది. ప్రభువు దగ్గరకు వచ్చి కేకలు పెడుతుంది. ఆయన కరుణ కొరకు ఎంతో ప్రాధేయ పడుతుంది. ఆయనను సంపూర్ణముగా విశ్వసించింది. ప్రభువు మీద పూర్తిగా ఆనుకున్నది. అందువలన యిప్పుడు ఆమె కుటుంబములో అద్భుతాన్ని చూడబోతుంది.

**2. పట్టుదల కలిగిన స్త్రీ :**

నా కుమార్తె దయ్యము పట్టి బహు బాధ పడుచున్నది అని కేకలు వేసెను. అందుకాయన ఆమెతో ఒక్కమాటయైనను చెప్పలేదు. ఈ దినాలలో చాలామంది దేవుని యొద్దకు వచ్చి ప్రభువా నాకు అది కావాలి యిది కావాలి అంటారు. సరిగా ఏది కావాలో అడగరు. విశ్వాస హృదయముతో నమ్మకముతో దేవుని అడగనందున ఏమియు పొందలేకపోవుచున్నారు. అయితే ఈ స్త్రీ పట్టుదల చూడండి. ఆమె కేకలు ప్రభువు విని ఒక్కమాటయైనను జవాబు చెప్పలేదు. అయితే ఈ స్త్రీ వెంబడి వెళ్లుచూ పట్టు విడువక కేకలు వేస్తుంది. ప్రభువు ఆమె విశ్వాసాన్ని ఆమెలో ఉన్న పట్టుదలను గమనిస్తున్నాడు. ఆమె కేకలు వినిన శిష్యులు ప్రభువా ఈమె మన వెంట వచ్చుచున్నది. ఈమెను పంపివేయమని వేడుకొనిరి. అయితే ఆమె పట్టిన పట్టును విడిచిపెట్టలేదు. పట్టుదల కలిగినవారు ప్రభువు దీవెనలు సంపాదించుకొంటారు.

**3. దీన మనస్సు గల స్త్రీ :**

ఆమె వచ్చి ఆయనకు మ్రొక్కి ప్రభువా నాకు సహాయము చేయుమని అడిగెను. ఈమె ప్రభువు దగ్గరకు వచ్చి నాకు సహాయము చేయుమని చెప్పి ఆయన పాదముల మీద పడింది. ఇది ఆమెలోని దీనత్వమును విధేయతను చూపిస్తుంది. అయితే ప్రభువు "పిల్లల రొట్టె తీసికొని కుక్క పిల్లలకు వేయుట యుక్తము కాద"నెను. తమను కుక్కలతో పోల్చినందుకు బాధపడక తిరుగుబాటు చేయకుండా తగ్గించుకొనినది. ఈ స్త్రీ తన స్థితిని గ్రహించుకొని నిజమే ప్రభువా కుక్కపిల్లలు కూడ తన యజమానుని బల్లమీద పడు ముక్కలు తినును గదా అనెను. ఆమె బలమైన విశ్వాసము చూచిన ప్రభువు అమ్మా! నీ విశ్వాసము గొప్పది. నీవు కోరినట్టే నీకు అవును గాక అని ఆమెతో చెప్పెను. ఆ గడియలోనే ఆమె కుమార్తె స్వస్థత నొందెను. మత్తయి 15:28.

ప్రభువు దగ్గరకు అందరు వెళ్తారు. నేను వెళ్తాను. అన్నట్లు వెళ్తితే ఏమి ఫలితం ఉండదు. ప్రభువు దగ్గరకు వెళ్ళే మనిషికి ముందుగా బలమైన విశ్వాసం స్థిరమైన విశ్వాసం ఉండాలి. వినయ విధేయతలు తగ్గింపు జీవితం దీనమనస్సు కలిగియుండాలి. కనాను స్త్రీ ఈ విషయాలలో గట్టిగా నిలబడింది. కనుక నీవు కోరినట్లు గానే నీకు అవును గాక అని ప్రభువు ఆమెతో చెప్పినట్లుగానే ఆ గడియలోనే ఆమె కుమార్తె స్వస్థత నొందెను.

అమ్మా! నీ విశ్వాసము గొప్పది అని కొనియాడబడెను. గొప్ప విశ్వాసమే పట్టుదలకు నాంది. కనాను స్త్రీవలె విశ్వాసముతో పట్టుదలతో దీనమనస్సుతో ఆయనను అడుగుదాము. దేవుడు మనకందరకు సహాయం చేస్తాడు.

సాక్ష్యము

# కాపాడే దేవుడు

నా పేరు ఎల్లమ్మ. మాది గుండమాల దగ్గర కోళ్ళఫారం. చిన్న వయస్సులోనే నేను ప్రభువును గుర్తించాను. మేము బాగా విగ్రహారాధన చేసేవాళ్ళం. మా నాన్న సింగోతు రాములు. తల్లి వెంకటేశ్వరమ్మ. మాయింటి దగ్గరలో సిలోన్ పెంతెకోస్తే చర్చి ఉండేది. ఆ చర్చి పాస్టర్‌గారి పేరు జాన్ డేవిడ్. మా అమ్మ నాన్న హిందువులు. నేను మా చెల్లెళ్ళు పిల్లలతో కలసి చర్చికి వెళ్ళేవాళ్ళం.

ఒకసారి చర్చిలో ఉండగా నాకు బాగా జ్వరం వచ్చింది. అంతలో వెనుక ప్రక్క గదిలో ప్రార్థన జరుగుతుంది. ఆ జ్వరంలో స్పృహ తెలియకుండా ఉన్నాను. నేను చర్చికి వెళ్తున్నట్లు అమ్మకు నాన్నకు తెలియదు. ఆ సమయంలో నేను పెద్దగా అరిచాను. వెనుక గదిలో ఉన్న వాళ్ళు వచ్చి నన్ను ప్రార్థన గదిలోనికి తీసుకువెళ్ళారు. నాకు స్పృహ వచ్చేసరికి నేను వెనుక ప్రార్థన గదిలో ఉన్నాను. నాకు ఆశ్చర్యం కలిగింది. వెంటనే నాకు జ్వరం తగ్గిపోయింది.

అమ్మ నాన్న వాళ్ళు విగ్రహారాధన బాగా చేసేవాళ్ళు. మేము చర్చికి వెళ్ళటం వాళ్ళకి అసలు ఇష్టంలేదు. కొంత కాలానికి నేను ఈ లోకంలో పడిపోయాను. దేవుడంటే చాలా ఇష్టం "ఆశగల ప్రాణాన్ని దేవుడు తృప్తి పరుస్తాడన్న వాక్యాము, నిన్నెన్నడును విడవడు ఎడబాయడు అన్న వాక్యము నా జీవితంలో నిజమయ్యింది. నేను పదవ క్లాసులో ఉన్నప్పుడు నా మేనత్త కొడుకు ఆంజనేయరాజుతో నాకు వివాహం జరిగింది. మా అత్తగారి కుటుంబం రక్షణ పొందిన కుటుంబం. కాని నా భర్త రక్షణ పొందలేదు. నన్ను ఆదివారం ఆరాధనకు పోనిచ్చేవాడు కాదు. ఇంట్లోనే ప్రార్థన చేసుకో అనేవాడు.

నా భర్త పోలీస్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. ఉద్యోగరీత్య అనేక పట్టణములు తిరిగాము. నేను మగబిడ్డ నిమ్మని ప్రభువుని ప్రార్థించాను. దేవుడు నాకు మగబిడ్డని ఇచ్చాడు. బిడ్డకు స్కందనవర్మ అని పేరు పెట్టాడు నా భర్త. తరువాత అమ్మాయి కొరకు ప్రార్థించాను. అమ్మాయి నిచ్చాడు. అమ్మాయికి మౌనిక అని పేరు పెట్టాడు. నాగులుప్పలపాడులో ఉన్నప్పుడు ఒకరోజు మధ్యాహ్నం నా ఆత్మీయస్థితికై ప్రభువుని ప్రార్థిస్తున్నాను. మధ్యాహ్నం పిల్లలిద్దరు నిద్దరపోతున్నారు. తలుపులు వేసుకొని ప్రార్థన చేస్తుంటే ఆత్మ బలముగా వచ్చి పరవసురాలినై పెద్దగా అరుస్తూ స్తోత్రం చేస్తుంటే చుట్టు ప్రక్కల ఉన్న వాళ్ళందరు భయపడి స్త్రీ, పురుషులు గుంపులుగుంపులుగా వచ్చారు. ఒక పోలీసు నా భర్తకు చెప్పడానికి పోలీసు స్టేషన్‌కు పరిగెత్తుకు వెళ్ళాడు. ఇంతలో ఒక క్రైస్తవుల అమ్మాయి వచ్చి అక్కడ ఉన్న వారందరిని సముదాయించి పంపించింది. అప్పటి నుండి ప్రభువు నన్ను గొప్పగా ఆయన సేవకై ఉపయోగించుకున్నాడు.

నేను ఎల్లప్పుడు నా భర్తను ఒకే కోరిక కోరేదానను. అదేమిటంటే నన్ను ఎప్పటికైనా ఒక చర్చిలో చేర్పించు, నేను చనిపోతే నరకానికి పోవడం నాకు ఇష్టం లేదు అనేదానను. ఈ విధంగా 5 సం॥రాలు గడిచిపోయాయి. ఈలోగా నా తల్లిదండ్రులు ప్రభువుని నమ్ముకున్నారు. కాని నా భర్త రక్షణలోకి రాలేదు. ప్రభువు నాకిచ్చిన తలాంతులైన నా భర్త బిడ్డలను ప్రభువులోకి తేవాలని ప్రార్థిస్తుండేదానను. అప్పుడు అనేక వాక్యాలతో నా భర్తతో ప్రభువు మాట్లాడం ప్రారంభించాడు. దేవుళ్ళంతా ఒక్కటే అనే నా భర్త ప్రభువుని ప్రార్థించడం మొదలు పెట్టాడు. నా భర్తని దురలవాటు లన్నిటి నుండి విడుదల చేసాడు. కొత్తపట్నం సముద్రం ఒడ్డున నివసించే జాలరి ఆయిన గొల్లపోతు పరంధామయ్య గారిని విశాఖపట్నంలో ప్రభువు పట్టుకున్నాడు. ఆయన భార్య మరియమ్మతో కలసి పల్లెపాలెంలో చిన్నమందా సంఘము ప్రారంభించారు. మేము అప్పుడు పామురులో ఉన్నాము. అయినప్పటికి నెలకి రెండుసార్లు పల్లెపాలెం వచ్చి ప్రార్థనకు కుటుంబంతో హాజరయ్యేవాళ్ళం.

విశాఖపట్నం నుంచి పౌల్ పాస్టర్ గారు వచ్చారు. నేను మొదట బాప్తిస్మం తీసుకున్నాను. తరువాత నా భర్త

సంవత్సరానికి బాప్తిస్మం తీసుకున్నాడు. సాతాను మమ్మల్ని శోధించేకొలది ప్రభువుకృప మా మీద హెచ్చుగా ఉండినది. నాభర్తను అన్యాయంగా నాగులుప్పలపాడులో సస్పెండ్ చేసారు. మేమందరం పట్టుదలతో ప్రభువుని ప్రార్థించాము. ఉద్యోగం ఇచ్చారు మరి కొంతకాలానికి అన్యాయముగా సస్పెండ్ అయ్యాడు. ప్రభువా నువ్వు న్యాయాధిపతివి కదా. నీ బిడ్డలమైన మాకు న్యాయం చెయ్యి అనిప్రార్థించాను. అనుకోని విధంగా యస్.పి.గారు ఒంగోలు సముద్రపు ఒడ్డుకు వచ్చారు. మేము వారిని కలిసి పిటీషన్ ఇచ్చాము. మరునాడే ఉద్యోగం వచ్చింది.

వివాహం కాకముందే నా భర్తకు షుగర్ ఉన్నది. అయినప్పటికి విధి నిర్వాహణలో ప్రభువు ఆయనను కాపాడుతున్నాడు. 2004వ సం॥ డిశంబరు15వ తారీకున ఉదయం 5 గంటలకు ప్రార్థన చేసుకోవటానికి మంచం దిగి వెళ్తుంటే నా కాళ్ళు వెనక్కి నడిచి మంచం మీద పడిపోయాను. కొత్తపట్నంలో మా యింటి పక్కన జాలరుల కొరకైన 70 అడుగుల దీపస్థంభం ఉన్నది. దాని ప్రక్కన సగం ఎత్తులో నేనొక ఎత్తైన పీట మీద కూర్చున్నాను. ఆకాశంలో పెద్ద అక్షరాలతో దేవుని రాకడ సూచనలు ఇవిగో జాగ్రత్తగా గమనించి చూడు అను స్వరం వినపడింది.

జలప్రళయం తుఫాను సముద్రంలో భూకంపం ఈలోక దేవతలు కూల్చబడడం. దహించు అగ్ని, కరువు, నిప్పు కణాలు, ఖడ్గం, మంచు, వడగండ్లు, భూకంపం ప్రపంచం మొత్తం నీటి మీద తెల్తున్నట్లు ప్రాణభయంతో జనం అటు ఇటు పరిగెత్తున్నట్లుగా చూస్తున్నాను. ప్రపంచం నలు మూలల నుండి అగ్ని వచ్చి జనులను మాడ్చి వేస్తుంది. టైరు బండ్ల మీద మనుషులకు సహాయం అన్ని దిశల నుండి వస్తుంది కాని అది నామము మాత్రమే.

ఇలాగ ఈ దర్శనం గంటన్నర సేపు సాగినది. ఈ దర్శనం చూస్తున్నంతసేపు ఇంట్లో వారెవ్వరు నిద్ర లేవలేదు. వెంటనే నేను చీరాల నుండి మోటుమాల వచ్చి పిన్నవారి పాలెంలో ప్రార్థనలు పెట్టాము. ఈ దర్శనం విషయం మా తల్లి దండ్రులకు చెప్పేను. మేమందరము ప్రార్థన చేస్తున్నాము.

పిన్ని వారిపాలెంలో ఒక రాత్రంతా ప్రార్థన చేసు కున్నాం. చర్చికి బయలుదేరటానికి బయటకు వస్తే జనం గుంపులు గుంపులుగా పరుగెడుతున్నారు. సముద్రం వస్తుంది, సముద్రం వస్తుంది అంటున్నారు. కొత్తపట్నం నుంచి ఫోన్ వచ్చింది. సముద్రం వస్తుంది పారిపోండి అని నేను దర్శనంలో చూచిన విధంగా జరిగింది. తరువాత నేను చీరాల వెళ్ళిపోయాను. ఈ సునామిలో ప్రభువు ఆయన బిడ్డలందరిని కాపాడాడు. మార్చి నెలలో మాతండ్రి గారు కొత్తపట్నం నుండి ఫోన్ చేసి నాదర్శనం గురించిన సాక్ష్యము వ్రాయమన్నాడు. నేను జాగుచేసాను.

ఏప్రిల్ నెల ఆఖరిలో నాకు శరీర అస్వస్థత కలిగినది. ప్రార్థనలో "యెహోవా కార్యమును అశ్రద్ధ చేయువాడు శాపగ్రస్తుడు అగును" అనే మాట తెలుపబడింది. వెంటనే కొత్తపట్నం వచ్చి మాతండ్రి గారిని తీసుకొని నా సాక్ష్యము ఇచ్చాను. ఇప్పుడు నా పేరు ప్రిస్కిల్లా, నాభర్త పేరు అనిల్, కుమారుడు తిమోతి, కుమార్తె పెర్సి. ప్రభువు నామమున స్తోత్రము. మా కొరకు ప్రార్థించండి.


## 2017 చందా వివరాలు

**సంవత్సర చందా రూ. 200/- లు పోషక చందా చందా రూ. 1500/- లు**

**జీవిత చందా రూ. 5000/- లు**

**ప్రేరేపణ చందా రూ. 200 లు పైన ఎంతైనా పంపవచ్చును**

పేపరు, ప్రింటింగ్ చార్జీలు, పోస్టల్ సర్వీస్ చార్జీలు పెరిగినందు వలన పత్రిక చందాను కూడా పెంచడమైనది. పాఠకులు సహృదయముతో అర్థము చేసుకొని సహకరించవలసినదిగా ప్రభువు నామమున కోరుచున్నాము. **–ఎడిటర్**



# ఏడు సంఘాలు

బ్రదర్ కె.సామ్రాట్

## సార్దీస్ సంఘము

**(మృత సంఘము. ప్రకటన 3:1-6)**

**చెడు విషయాలు:-** "నీ క్రియలు నా దేవుని యెదుట సంపూర్ణమైనవిగా కనబడలేదు. గనుక జాగరూకుడవై చావనైయున్న మిగిలిన వాటిని బలపర్చుము" (2వ). దేవుని యెదుట సార్దీస్ క్రియలు మంచివి కావు. మన పరలోకపు తండ్రి పరిపూర్ణంగా ఉండాలి (మత్తయి 5:48). పరిపూర్ణత ఎలా వస్తుంది? ప్రభువుకు భయపడి విధేయత చూపిం చటం ద్వారా పరిపూర్ణులం కాగలం. అంతేకాదు, ఆయన తన బిడ్డల్ని శ్రమల ద్వారా పరిపూర్ణులనుగా చేస్తాడు (హెబ్రీ.2:10). యోసేపు యౌవనస్తుడు, ప్రేమానురాగాలతో దూరంగా ఉన్న అరణ్యంలో అన్నలకు ఆహారం తీసుకుపోతే, వాళ్ళు బానిసగా అమ్మేశారు. అది యోసేపు జీవితంలో చీకటి రోజు. పౌలు భక్తుని శరీరంలో ముల్లుంది. దాని బంధం నుండి విముక్తి కలిగించమని ప్రభువుని ముమ్మారు ప్రార్థించాడు. ఈ అనుభవం అతనికి శ్రమ సమస్య. "కాబట్టి నిర్జీవ క్రియలను విడిచి... సంపూర్ణులమగుటకు సాగిపోదము" (హెబ్రీ.6:1). సార్దీస్ సంపూర్ణమైన క్రియలు లేక కూడా చావుబతుకుల్లో ఉంది. గనుక ఏమి చెబుతున్నాడు? విశ్వాసుల్ని మేలుకొని కనిపెట్టి యుండమని ఆజ్ఞాపిస్తున్నాడు. జాగరూకుడవై యుండుమని ప్రభువు చెప్తున్నాడంటే విశ్వాసులు ఎంత అప్రమత్తంగా ఉండాలో ఆలోచించండి. కాలము నెరిగి మేలుకొని యుండాలి (రోమా 13:11). సార్దీస్ జాగ్రత్తగా లేదు. మనిషిలో మేల్కొల్పు - మదిలో మేల్కొల్పు అవసరం. ఆయన అకస్మాత్తుగా వచ్చి మీరు నిద్రపోవుచుండుట చూచునేమో గనుక మీరు మెలకువగా ఉండుడి. ప్రభువు సార్దీస్‌తో చెప్పుచున్నది అందరితోను చెప్పుచున్నాడు. "మెలకువగా నుండుడి" (మార్కు 13:36). "నీవు జాగరూకుడవై యుండని యెడల నేను దొంగవలె వచ్చెదను. ఏ గడియను నీ మీదికి వచ్చెదనో నీకు తెలియనే తెలియదు" (3వ). అవును ప్రియసంఘమా, ఆయన ఎప్పుడు వచ్చునో మనకు తెలియదు. గనుక మెలకువగా నుందము (మత్తయి 24:42). మనము అనుకొనని ఘడియలో ప్రభువు వచ్చును. ఉండవలసిన స్థలములో ఉండకపోయినను, ఉండాల్సిన విధంగా ఉండకపోయినను సిగ్గపడక తప్పదు, భయంకర చీకటి కమ్ముకుంటుంది. దారి ఆగమ్య గోచరంగా ఉండొచ్చు. హృదయంలో తుపాను కల్లోలం- బ్రతుకులో భయాందోళన ఉక్కికి బిక్కిరి చేస్తాయ్. ప్రభువు రాకడ కొరకు సిద్ధపడని సంఘాలు ఈ రోజున అనేకం ఉన్నాయి. అయితే సిద్ధంగా ఉన్నవాళ్ళు మొదటి జాము యింది, రెండవ జామయింది, మూడవ జామయింది ఇంకా రావేమి ప్రభూ అంటూ ప్రతిదినం కన్నుల్లో వత్తులు వేసుకుంటూ, మనో మందిరంలో వాక్య దీపం వెలిగించి, నీ రాకడ కోసమే నా ఎదురు చూపులు అంటూ ప్రార్థిస్తు న్నారు. ప్రియ సోదరుడా, ప్రియసోదరీ నీ సాక్ష్యం ఏమిటి? కాలం శీఘ్రంగా గతించిపోతుంది. ఆయన వస్తున్నాడని చెప్పకుండా వస్తున్నాడు? లేదు. ఒక చిన్న వచనం ప్రత్యేకంగా ఆయన రాకడ విషయమై చెప్తుంది. "ఇదిగో ముందుగా నేను మీతో చెప్పియున్నాను" (మత్తయి 24:25). వస్తానన్న వాడు రాకమానడు. ఏ క్షణంలోనైనా రావచ్చు. నేను స్థలం సిద్ధపరచ వెళ్ళుచున్నాను. నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరలవచ్చి నా యొద్ద నుండుటకు మిమ్మును తీసికొనిపోవుదును అన్నాడు ప్రభువు. "కొందరు ఆలస్య మని ఎంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాదు గాని యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక అందరూ

మారుమనస్సు పొందవలెనని కోరుచు మీ యెడల దీర్ఘ శాంతము గలవాడైయున్నాడు" (2పేతురు 3:9). ఈ సత్యము తెలియక అనేకులు "ఆయన రాకడను గూర్చిన వాగ్దానమే మాయెను (2పేతురు 3:4) అని అడుగుచున్నారు. సార్డీసుతో చెప్పుచున్న ఈ మాట మనకును వర్తిస్తుందని ఎరిగి సిద్ధంగా ఉండాలి. అంతేకాక చావనైయున్న మిగిలిన వాటిని బలపర చుము. ముందు నాయకులు స్థిరపడాలి. వారే దారి తప్పి పోయారు. నాయకులు విశ్వాసుల యెడల కనికరము లేనివారై యున్నారు. వారిని కాచి మేపుటకు బదులు బలమైన ఆహారం పెట్టలేదు. అందుచేత కొందరు బలహీనులై చావ సిద్ధంగా ఉన్నారు. గనుక వారిని స్థిరపరచాలి. చావనైయున్న మిగిలిన వారిని బలపరచటానికి ఈ కాలంలో ఒక పరిశుద్ధుణ్ణి ప్రభువు లేపుకున్నాడు.

అది అంధకార యుగం క్రీ.శ.1500 లో పోపు అధికారం విస్తృతంగాను ఔన్నత్య స్థితిలోను ఉంది. పరిశుద్ధుడైన మార్టిన్ లూథర్ దైవదర్శనంతో చీకటి లోకానికి వెలుగైన పరిశుద్ధమైన బైబిలు గ్రంథాన్ని ప్రచురపరచటానికి ఆరంభించాడు. అక్టోబరు 31 క్రీ.శ.1517లో జర్మనీలో విటన్‌బర్గు దేవాలయము తలుపు మీద సంఘము యొక్క (రోమన్ కేథలిక్) 95 తప్పులను వ్రాసి అంటించాడు. పోపు మతస్థులు మూసేసిన గ్రంథము ఆయన వలన తెరవబడింది. "విశ్వాసము ద్వారా మనుష్యుడు జీవించును" అనే బోధ బయలుపడింది. యిదే 'చావనైయున్న మిగిలిన వాటిని బలపరచుము' అనే హెచ్చరిక ఫలితంగా విశ్వాసులు రోమన్ కేథలిక్స్ నుండి వేరై ప్రొటస్టెం టులుగా ఏర్పడ్డారు. "నీవేలాగు ఉపదేశము పొందావో, ఎలాగున్నావో జ్ఞాపకము చేసికొని దానిని గైకొనుచు మారుమనస్సు పొందుము (3వ). మొదటిలో ఎంతో ఆశ, ఆసక్తి కనబరిచారు. మంచి మంచి ఉపదేశాలు విన్నారు. పాపాన్ని విడిచి పెట్టడంలో సంపూర్ణ విధేయత కనపర్చారు. లోక భోగభాగ్యాలకన్న ప్రభువాజ్ఞను శిరసావహించడమే అత్యంత శ్రేయోదాయక మన్నాడు. ప్రస్తుతం ఆ భక్తి, విశ్వాసం, ప్రేమ సమస్తాన్ని కోల్పోయి జీవచ్ఛవాలయ్యారు గనుక ఆ మొదటి ఉపదేశాలు తిరిగి జ్ఞాపకం చేసుకోవాలి. వాటిని విస్మరించి, తృప్తి పడవద్దు. "జీవార్థమైన ఉపదేశమును అంగీకరించువానికి జ్ఞానుల సహవాసము లభించును" (సామె. 15:3). ఆయన ఉపదేశాలు నిర్దోషమైనవి. ఉపదేశమును అంగీకరించు వాడు బుద్ధిగలవాడు కావున దేవుని మాటల్ని తిరిగి తిరిగి జ్ఞాపకం చేసుకుంటుండగా (నీ వాక్యం) క్రొవ్వు మెదడు నాకు దొరకినట్లుగా నా ప్రాణము తృప్తి పొందుచున్నది" అని దావీదు దేవుని స్తుతిస్తున్నాడు. జ్ఞాపకం చేసుకోవడం ఒక్కటే చాలదు. వాటిని గైకోనటం చాలా ముఖ్యం. "మీరు వినువారు మాత్రమై యుండి మిమ్మును మీరు మోసపుచ్చు కొనకుండా వాక్యప్రకారము ప్రవర్తించు వారునై యుండుడి" ప్రవర్తించటం అంటే గైకొనటమే. ఒకప్పుడు ప్రభవు మాటలు విన్న ఒక స్త్రీ ఆయనను చూచి, "నీవు కుడిచిన స్తనములును నిన్ను మోసిన గర్భమును ధన్యములైనవని" అనగా, యేసు– "అవునుగాని దేవుని వాక్యము విని దానిని గైకొనువారు మరి ధన్యులని చెప్పెను" (లూకా 11:27–28). దావీదు కూడా "నీ కట్టడ లను గైకొనుటకు నా హృదయ మును నేను లోబరచుకొని యున్నాను" (కీర్తన 119:112). ఇది తుదివరకు నిలుచు నిత్య నిర్ణయమని తీర్మానం చేయటంలో చూస్తాము కావున ఉపదేశాలు గైకొనాల్సి ఉంది.

మారుమనస్సు పొందాలి. ప్రియవిశ్వాసీ, లోకము నుంచి వేపు కమ్ము తిరిగి మనస్సు మార్చుకో, దైవవాక్య వెలుగులో పరిశుద్ధాత్మ సహాయంతో ఆ బలహీనతను (పాప మును) గుర్తించి దానిని విడిచిపెట్టాలి. అవిశ్వాసులతో కలిసి చావుకు సిద్ధం కాకూడదు. వారి మధ్య నుండి బయలు వెడలి ప్రత్యేకముగా నుండుటయే మారుమనస్సు పొందుట. సంఘం యొక్క చర్యలు మారాలి. విశ్వాసుల ప్రవృత్తి, తలంపులు మారాలి. మన ప్రవర్తన సూత్ర ప్రాయంగా కాక, బహిరం గంగా అందరికీ సరైనదిగా అనిపించాలి. ఇరుగు పొరుగు వారితో ఏలాంటి సంబంధము లేకుండా ఉండటం కుదరదు. మనము ప్రభువుతో ఉన్న వారమని లోకం గుర్తించాలి. పరలోక మందున్న మన తండ్రిని మహిమపరచ గలగాలి. ఇదియే సరైన మారుమనస్సు. అందుకే సార్డీస్‌తో వాక్యమును గైకొనుచు మారుమనస్సు పొందమని హెచ్చరి స్తున్నాడు. ఈ ఆధిపత్యము పొందడం ప్రభువును మహిమ పరచటమే అవుతుంది. మారుమనస్సు పొందటంలో నిర్లక్ష్యం, జాప్యం ఏ మాత్రము మంచిది కాదు.

# సైన్సు - బైబిల్

**(సైన్సు చెప్పిన విషయాలను ముందే చెప్పిన బైబిల్)**

1) భూమి శూన్యంలో వ్రేలాడుతుందని కోపర్నికస్ అనే శాస్త్రవేత్త క్రీ.శ.1475లో కనుగొన్నాడు. ఇదే విషయాన్ని ఎన్నో విజ్ఞాన విషయాలు కనుగొన్న సర్ ఐజక్ న్యూటన్ కూడా 17వ శతాబ్దములో భూమి శూన్యంలో వ్రేలాడుతుందని నిరూపించి తెలియజేశాడు. అప్పటి నుండి విద్యార్థులకు భూమి శూన్యంలో వ్రేలాడుతుందని చెప్పడం ప్రారంభించారు. అయితే ఇదే విషయాన్ని 'పరిశుద్ధ గ్రంథమైన బైబిల్' క్రీ.పూ.1500 సంవత్సరాల క్రితమే యోబు గ్రంథములో తెలియజేయబడింది. "శూన్య మండలము పైని ఉత్తర దిక్కుననున్న ఆకాశ విశాలమును ఆయన పరచెను. శూన్యముపైని భూమిని వ్రేలాడచేసెను (యోబు 26:7)

2) భూమి గుండ్రముగా ఉందని క్రీ.పూ. 3వ శతాబ్దంలో అరిస్టాటిల్ కొన్ని పరిశోధనలతో తెలియజేసినప్పటికి, కాదు బల్లపరుపుగా ఉందని మరి కొందరు శాస్త్రవేత్తలు క్రీ.శ. 16 శతాబ్దము వరకు వాదిస్తూనే ఉన్నారు. ఇలాంటి వాదనలు ఉన్న సమయంలో 'గెలీలియో' అనే శాస్త్రవేత్త క్రీ.శ. 16వ శతాబ్దములో పలు ప్రయాసల చేత భూమి గుండ్రంగా ఉందని నిరూపించాడు. ఇదే విషయాన్ని దైవ గ్రంథమైన బైబిలు క్రీ.పూ. 1500 సంవత్సరాల క్రితమే యోబు గ్రంథంలో తెలియజేయబడింది. "ఆయన వలన నడిపింపబడినవై నరులకు నివాస యోగ్యమైన భూగోళము మీద మెరుపును మేఘములును సంచారము చేయును ఆయన వాటికి ఆజ్ఞాపించునది యావత్తును అవి నెరవేర్చును" (యోబు 37:12). "ఆయన భూమండలము మీద ఆసీనుడై యున్నాడు" (యెషయా 40:22)

3) విలియంహార్వే క్రీ.శ.1628లో ప్రాణం రక్తములో ఉన్నదని చెప్పాడు. క్రీ.పూ. 14వ శతాబ్దములోనే ఈ విషయాన్ని దేవుడు మోషే ద్వారా తన గ్రంథములో వ్రాయించాడు. (ఆదికాండము 9:4,5; లేవీయకాండము 17:11) రక్తము దేహమునకు ప్రాణము (17:11)

4) టెలీస్కోప్‌ను కనిపెట్టక ముందు మరియు కనిపెట్టిన (క్రీ.శ.1600) తరువాత చాలామంది నక్షత్రాలను లెక్కపెట్టడానికి ప్రయత్నించారు. ఎన్నో కోట్లు ఖర్చుపెట్టి, ఎన్నో ప్రయత్నాలు చేసి చివరకు క్రీ.శ. 20వ శతాబ్దములో నక్షత్రాలను లెక్కించలేమని విజ్ఞాన శాస్త్రవేత్తలు తెలియజేశారు. నక్షత్రాలను లెక్కించడం వీలు కాదని బైబిలు క్రీస్తుపూర్వమే తెలియజేసింది. (ఆదికాండము 15:5; యిర్మీయా 33:22). "ఆకాశ నక్షత్రములు లెక్కింప శక్యము కానట్టుగాను, సముద్రపు ఇసుక రేణువులనెంచుట అసాధ్యమైనట్టుగాను, నా సేవకుడైన దావీదు సంతానమును, నాకు పరిచర్య చేయు లేవీయులను లెక్కింప లేనంతగా నేను విస్తరింపజేయుదును (యిర్మీయా 33:22).

5) 21వ శతాబ్దములో శాస్త్రవేత్తలు పరిశోధించి ఒక నక్షత్రమునకు, మరొక నక్షత్రమునకు బేధము కలదని, ఒక్కొక్క నక్షత్రము వేరు వేరు ఉష్ణం, కాంతి గలవని చెప్పక ముందే బైబిలులో పరిశుద్ధాత్మ దేవుడు ఈ విషయాలను వ్రాయించాడు. "సూర్యుని మహిమ వేరు, చంద్రుని మహిమ వేరు, నక్షత్రముల మహిమ వేరు. మహిమనుబట్టి యొక నక్షత్రమునకును మరియొక నక్షత్రమునకును బేధము కలదు (1కొరింథీ.15:41).

6) క్రీ.శ.1783లో జోసెఫ్‌మౌంట్ మరియు జాక్వస్ బెలూన్‌ని కనుగొన్న తరువాత గాలికి బరువు ఉన్నదని ప్రపంచం మొత్తం తెలుసుకున్నారు. వీరు ఈ విషయాలను కనిపెట్టక పూర్వమే పరిశుద్ధగ్రంథమైన బైబిలు క్రీ.పూ. 1500 సంవత్సరాల క్రితమే తెలియజేసింది. గాలికి ఇంత బరువు ఉండవలెనని ఆయన నియమించినప్పుడు ప్రమాణమునుబట్టి జలములకు ఇంత కొలతయని ఆయన వాటిని కొలిచి చూచినప్పుడు (యోబు 28:25).

7) సముద్ర జలములు సూర్యవేడిమి చేత ఆవిరిగా

మారి, మేఘములుగా మారి వర్షం కురిసి నదులు, సముద్రాలు నిండుతున్నాయి అని ఇది ఒక జలచక్రం అని క్రీ.శ.17వ శతాబ్దములో మన శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఈ విషయాన్ని బైబిలు క్రీస్తు పూర్వమే తెలియజేసింది. (కీర్తనలు 135:7; ప్రసంగి 1:7; యిర్మీయా 10:13; యోబు 36:28). "నదులన్నియు సముద్రములో పడును. అయితే సముద్రము నిండుట లేదు. నదులు ఎక్కడ నుండ పారి వచ్చునో అక్కడికే అవి ఎప్పుడును మరలిపోవును (ప్రసంగి 1:7) "భూదిగంతముల నుండి ఆవిరి లేవజేయువాడు ఆయనే. వాన కురియునట్లు మెరుపు పుట్టించువాడు ఆయనే తన నిధులలో నుండి గాలిని ఆయన బయలువెళ్ళజేయును (కీర్తనలు 135:7).

ఇలాంటి విషయాలు ఎన్నో బైబిలులో కలవు. ఇవి కేవలం కొనిన మాత్రమే నేటి మానవులు అనేక పరికరాల ద్వారా, పరిశోధనల ద్వారా, టెక్నాలజీ ద్వారా విశ్వ సంబంధిత విషయాలను కనుగొంటున్నారు. అయితే బైబిలు వ్రాసిన వ్యక్తులు ఎలాంటి టెక్నాలజీ లేని సమయంలోనే, ఎలాంటి పరిశోధనలు లేకుండానే విశ్వసంబంధిత విషయాలను మరియు భవిష్యత్తు ప్రవచనాలను తెలియ జేశారు. ఇదెలా సాధ్యం? ఎందుకంటే వ్రాసింది వ్యక్తులే అయినా, వారిచేత వ్రాయించింది మాత్రం దేవుడే. అందుకే బైబిలును దైవ గ్రంథం అని, ఇలాంటి విషయాలను దేవుడు మాత్రమే ముందుగానే వ్రాయించగలడని కొన్ని శతాబ్దాలుగా శాస్త్ర వేత్తలు తమ నోటితో ఒప్పుకుంటునే ఉన్నారు. సమస్త మహిమ దేవునికే కలుగునుగాక! ఆమేన్.






## పాఠకులకు గమనిక

'పరిశుద్ధత' మాసపత్రిక ద్వారా మిమ్మును ఆధ్యాత్మికంగా బలపరచాలని ప్రతినెలా ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి మీకు పంపిస్తున్నాము. పత్రిక కొరకు ప్రతి నెలా మేము దేవుని వైపు చూస్తున్నాము. అయితే పత్రిక మీ యొక్క ఆధ్యాత్మిక జీవితానికి ఎంతగా ఉపయోగ పడుతుందో, మీరు ఎలాంటి మేలులు పొందుతున్నారో మీ ద్వారా తెలిసుకోవాలని మేము ఎంతగానో ఆశిస్తున్నాము. కాబట్టి పత్రిక పొందుతున్న ప్రతి ఒక్కరూ మీ యొక్క స్పందన మాకు 'పోస్టుకార్డు' ద్వారా లేదా ఈ క్రింది ఫోన్ నంబర్లకు ఎస్.యం.ఎస్ ద్వారా తెలియ జేయవలసినదిగా ప్రభువు నామమున మిమ్మును కోరుతున్నాము. **-ఎడిటర్**

**9440217726, 9493950969**


## ఇంటర్నెట్‌లో తెలుగు బైబిల్

**www.onlinetelugubible.net**

**మీరు ఎక్కడున్నా సరే, మీ స్మార్ట్ ఫోన్, ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్‌లలో తెలుగు బైబిల్ చూడవచ్చును. అంతేకాక తెలుగు-ఇంగ్లీషు ప్యారలల్ బైబిల్, తెలుగు ఆడియో బైబిల్, తెలుగు బైబిల్ ఎన్‌సైక్లోపీడియా, తెలుగు ఆడియో, వీడియో పాటలు, తెలుగు పాటల రచనలు, అద్భుత సాక్ష్యములు, తెలుగు క్రైస్తవ సినిమాలు, బైబిల్ వాల్‌పేపర్స్, తెలుగు క్రైస్తవ పుస్తకములు, క్రైస్తవ వివాహ వేదిక, మీ ప్రార్థన అవసరతల కొరకు ప్రార్థనా గది... ఇంకా మరెన్నో మీ కోసం... నేడే దర్శించండి...**


## చందాదారులకు జన్మదిన ప్రకటనలు ఉచితం

మీ లేదా మీ కుటుంబ సభ్యుల యొక్క 5వ తేదీ తర్వాత తేదీలలోని సందర్భాలను మాత్రమే పంపించాలి. ఫోటో ప్రచురించాలంటే ఫుల్ ఫోటోని **Whatsapp** ద్వారా 9440217726కి లేదా ఈ-మెయిల్ ద్వారా holiness.ierf@gmail.comకి పంపాలి. పోస్ట్‌లో పంపకూడదు.

# బైబిలు కథలు - ఇస్సాకు

పిల్లలూ బాగున్నారా? పోయిన నెలలో మనం అబ్రాహాము కథ ముగించుకున్నాము కదా! మరి ఈ నెలలో ఆయన కుమారుడైన ఇస్సాకు కథని తెలుసుకోబోతున్నాం. అబ్రాహాముకి ఇస్సాకు వంద సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు పుట్టాడు. అంటే అబ్రాహాము ఇస్సాకు ఎంతో గారాభంగా పెంచి వుంటాడు కదా, ఎంతో ప్రేమించి వుంటాడు కదా! అయినప్పటికీ దేవుడు అబ్రాహాముతో 'నీకు ఒక్కడైయున్న నీ కుమారుని బలి యివ్వు' అని అడిగినప్పుడు, తను ఎంతో ప్రేమించిన తన కుమారుడైన ఇస్సాకును బలిగా ఇవ్వడానికి వెనుకాడలేదు. అందునుబట్టి అబ్రాహాము విశ్వాసులకు తండ్రి అయ్యాడు.




దేవుడు ఇస్సాకును బలి యివ్వమని అడిగినప్పుడు ఇస్సాకు చిన్న పిల్లవాడు కాదు. ఎందుకంటే అబ్రాహాము, ఇస్సాకును వెంటబెట్టుకొని బలి యిచ్చే ప్రదేశానికి వెళ్ళేటప్పుడు కట్టెల మోపును ఇస్సాకు మీద పెట్టినట్లు చూడగలం. అంటే ఇస్సాకు ఎదిగిన కుర్రవాడు. తండ్రితోపాటు కట్టెలు మోస్తూ కొండ ఎక్కి బలి ప్రదేశానికి వెళ్ళాడు. అబ్రాహాము వంద సంవత్సరాలు పైబడిన వృద్ధుడు. అబ్రాహాము ఇస్సాకును బలి యివ్వడానికి బంధించేటప్పుడు విడిపించుకొని పారిపోవచ్చును. అయినప్పటికీ తండ్రి మాటకు లోబడి చావడానికి సిద్ధపడ్డాడు. అంటే తండ్రికి విధేయుడై యున్నాడు. అందుకే దేవుడు ఇస్సాకు ఎంతో ఆశీర్వదించాడు. చాలామంది పిల్లలు తల్లిదండ్రులను ఎదిరిస్తూ, దూషిస్తూ, బూతులు కూడా తిడుతుంటారు కదా! "తన తండ్రినైనను తల్లినైనను దూషించువాని దీపము కారు చీకటిలో ఆరిపోవును" (సామెతలు 20:20).

దేవుడు ఇస్సాకును బలి ఇవ్వమన్న సంఘటన తర్వాత కొంతకాలానికి ఇస్సాకు తల్లియైన శారా హెబ్రోను అను కిర్యతర్బాలో చనిపోతుంది. ఆమె చనిపోయినప్పుడు ఆమె వయస్సు 127. అప్పుడు అబ్రాహాము వయస్సు 137, ఇస్సాకు వయస్సు 37 సంవత్సరాలు. అప్పుడు అబ్రాహాము హిత్తీయుడైన సోహరు కుమారుడగు ఎఫ్రోను దగ్గర మమ్రే ఎదుటనున్న మక్పేలా పొలమును, అందులోని గుహను నాలుగు వందల తులముల వెండికి కొని శారాను పాతిపెట్టాడు. తర్వాత అబ్రాహాము ఇస్సాకు వివాహము చేయాలని తన యింటి పెద్దదాసుడైన ఎలీయెజెరుని పిలిచి, ఇక్కడ ఈ కనాను దేశములో ఏ స్త్రీని నా కుమారునికి పెండ్లి చేయకుండా, నా స్వదేశమందున్న నా బంధువుల దగ్గరకు వెళ్ళి నా కుమారునికి భార్యను తీసుకువస్తానని నీ చెయ్యి నా తొడక్రింద పెట్టి యెహోవా మీద ప్రమాణము చేయుమని ఎలీయెజెరుతో చెప్పాడు. అప్పుడు ఎలీయెజెరు ఒకవేళ ఆ స్త్రీ నాతో రావడానికి ఇష్టపడని యెడల నీ కుమారుడైన ఇస్సాకును ఆ దేశమునకు తీసుకొని పోవలెనా అని అడుగుతాడు. అప్పుడు అబ్రాహాము ఆ స్త్రీ నీతో రాని యెడల నీవు ప్రమాణము నుండి విడుదల పొందెదవు గాని, నా కుమారుని అక్కడికి తీసుకొని పోకూడదు అని చెప్పాడు. అప్పుడు ఎలీయెజెరు తన యజమానుని ఒంటెలలో పది ఒంటెలను, శ్రేష్ఠమైన రకరకాల వస్తువులను తీసుకొని అబ్రాహాము బంధువులు నివసిస్తున్న అరామ్నహరయిములోనున్న నాహోరు అనే పట్టణానికి వెళ్తాడు.

అక్కడ ఊరు బయట ఒక బావి దగ్గర దిగి తనతో పాటు ఒంటెలను మోకరింపజేసి ఈ విధంగా ప్రార్ధన చేశాడు. 'నా యజమానుడగు అబ్రాహాము దేవుడవైన యెహోవా, నేను వచ్చిన కార్యమును త్వరలో సఫలముచేసి నా యజమానుడగు అబ్రాహాము మీద అనుగ్రహము చూపుము. చిత్తగించుము, నేను ఈ నీళ్ళ ఊట యొద్ద నిలుచుచున్నాను. ఈ ఊరి వారి పిల్లలు నీళ్ళు చేదుకొనుటకు వచ్చుచున్నారు. కాబట్టి, నేను త్రాగునట్లు నీవు దయచేసి నీ కడవను వంచుమని నేను చెప్పగా –నీవు త్రాగుము నీ ఒంటెలకు నీళ్లు పెట్టెదనని ఏ చిన్నది చెప్పునో ఆమెయే నీ సేవకుడైన ఇస్సాకు కొరకు నీవు నియమించినదై యుండును గాక, అందువలన నీవు నా యజమానుని మీద అనుగ్రహము చూపితివని తెలిసికొందునని ప్రార్ధన చేస్తాడు. ఆయన ప్రార్ధన ముగించక ముందే అబ్రాహాము సహోదరుడైన నాహోరు భార్యయైన మిల్కాకు పుట్టిన బెతూయేలు కుమార్తెయైన రిబ్కా నీళ్లు చేదుకొనుటకు ఆ బావి దగ్గరకు వస్తుంది. ఆమె చాలా చక్కనిది. ఆమె బావిలో దిగి నీళ్లు తీసుకొని పైకి వస్తుండగా ఎలీయెజెరు ఆమెతో దాహమునకు నీళ్లు ఇమ్మని అడుగుతాడు. ఆమె అతనికి నీళ్లు పోసి, నీవు త్రాగుము, నీ ఒంటెలకు తోడి పోస్తానని చెప్పి, ఒంటెలన్నిటికీ నీళ్ళు తోడి పోస్తుంది. అప్పుడు అతను నీవు ఎవరి కుమార్తెవు, మేము మీ యింటి దగ్గర ఈ రాత్రి ఉండటానికి స్థలము ఉన్నదా? అని అడుగుతాడు. అప్పుడు రిబ్కా, నేను నాహోరుకు మిల్కా కనిన బెతూయేలు కుమార్తెను, మా యింటి కావలసినంత స్థలము, మేత ఉన్నదని చెప్పి యింటికి రమ్మని చెప్పి, పరుగెత్తుకుంటూ యింటికి వెళ్ళి తన తల్లికి చెప్తుంది. అప్పుడు రిబ్కా అన్న అయిన లాబాను బావి దగ్గరకు వచ్చి 'యెహోవా వలన ఆశీర్వదింపబడిన వాడా, లోపలికి రమ్ము, నీవు బయట నిలువనేల' అని చెప్పి తనతో పాటు యింటికి తీసుకొని వస్తాడు. అప్పుడు ఎలీయెజెరు తను ఎక్కడి నుండి వచ్చినది, ఎందుకు వచ్చినది, బావి దగ్గర తను దేవునికి చేసిన ప్రార్ధన వివరాలన్నీ చెప్పి నా యజమానుని సహోదరుని కుమార్తెను అతని కుమారునికి తీసికొనునట్లు దేవుడు సరియైన మార్గమందు నన్ను నడిపించెను. కాబట్టి నా యజమానుని యెడల మీరు దయను నమ్మకమును కనుపరచిన యెడల అదియైనను, లేనియెడల అదియైనను తెలియ చెప్పుడు. అప్పుడు నేను ఎటు పోవలెనో అటు పోయెదను అని చెప్పినప్పుడు, లాబాను 'ఇది యెహోవా వలన కలిగిన కార్యము' మేమైతే అవునని కాని, కాదని కాని చెప్పజాలము. ఇదిగో రిబ్కా నీ ఎదురుగా ఉన్నది, ఆమెను తీసికొని పొమ్ము. యెహోవా సెలవిచ్చినట్లు ఈమె నీ యజమానుని కుమారునికి భార్య అగునుగాక అని చెప్తాడు. అప్పుడు ఎలీయెజెరు యెహోవాకు సాష్టాంగపడి నమస్కారము చేసి, వారికి విలువైన బట్టలు, బంగారు నగలు ఇస్తాడు. రాత్రి అక్కడే బస చేసి, ఉదయాన్నే లేచి, 'నా యజమాను దగ్గరకు నన్ను పంపించండి' అని వారిని అడిగినప్పుడు వారు ఈ చిన్నదానిని పది రోజులైనా మా దగ్గర ఉండనివ్వండి అని అడుగుతారు. అప్పుడు ఎలీయెజెరు 'యెహోవా నా ప్రయాణము సఫలము చేశాడు కాబట్టి తడవు కాకుండా నన్ను వెళ్ళనివ్వండి, నా యజమానుని దగ్గరకు వెళ్తాను అని చెప్తాడు. అప్పుడు వారు రిబ్కాని పిలిచి 'ఈ మనుష్యునితో కూడా వెళ్తావా' అని అడిగినప్పుడు వెళ్తాని అని చెప్తుంది. అప్పుడు వారు రిబ్కాని ఆశీర్వదించి ఎలీయెజెరుతో పంపిస్తారు. వారు కనాను దేశములోని బెయేర్ లహాయిరోయి మార్గమున వచ్చినప్పుడు వారిని పొలములో ధ్యానమునకు వచ్చిన ఇస్సాకు చూస్తాడు. అప్పుడు రిబ్కా మనకు ఎదురు వచ్చుచున్న మనుష్యుడు ఎవరు అని అడిగినప్పుడు ఎలీయెజెరు ఇతడు నా యజమానుడని చెప్పినప్పుడు రిబ్కా ముసుకు వేసుకుంటుంది. తర్వాత ఇస్సాకు రిబ్కాను పెండ్లి చేసుకుంటాడు. అప్పుడు ఇస్సాకు వయస్సు 40 సంవత్సరాలు. వారికి 20 సంవత్సరాలు పిల్లలు పుట్టరు. అప్పుడు ఇస్సాకు దేవునికి ప్రార్ధన చేసినప్పుడు రిబ్కా గర్భవతి అయ్యి, కవల పిల్లలను కంటుంది. పెద్దవాని పేరు ఏశావు, రెండవ వాని పేరు యాకోబు.

పిల్లలూ, వచ్చేవారం మనం యాకోబు కథ తెలుసుకుందాము. మీకు ఆదికాండం 25వ అధ్యాయము నుండి చదివితే యాకోబు కథ మీకు తెలుస్తుంది. ప్రతిరోజూ బైబిలు చదవటం, ప్రార్ధన చేసుకోవడం మర్చిపోవద్దు. దేవుడు మిమ్మును దీవించును గాక!

సాక్ష్యము

# కత్తుల చెంచురామయ్య

21 డిసెంబర్ 2003లో బేస్తవారిపేటలో డాక్టర్ హూస్సేన్ అయ్యగారి కుమారుని వివాహ రిసెప్షన్ కొరకు బస్‌లో ప్రయాణం చేస్తున్నాను. బస్‌లో వెనుక సీటులో ఇద్దరు కూర్చునే సీటులో కూర్చోని నా బ్యాగ్ ప్రక్క సీటులో పెట్టి నిద్రపోయాను. కొంచెం సేపటికి మెళకువ వచ్చింది. నా కుడివైపున బస్ వెనుక కుడివైపు కిటికీ వద్ద పచ్చని శరీరఛాయ కల్గిన 40 సంవత్సరాల వ్యక్తి బ్లూఅట్ట ఉన్న నా క్రొత్తనిబంధన ఏకాగ్రతతో చదువుతున్నాడు. నన్ను అడగకుండా నా బ్యాగ్‌లోని క్రొత్త నిబందన ఎలా తీసు కొన్నాడు అనుకొని మొదట కోపం వచ్చినా నేను నిద్ర పోతుంటే అతను బైబిల్ తీసికొని చదువుకొంటుంటే సంతోషించాను. ఆ తరువాత నా బ్యాగ్ తెరచి చూచాను నా బ్యాగ్‌లో బైబిల్ అక్కడే ఉంది. అతని ప్రక్కన కూర్చున్నాను. మేము కాటికాపరులము నేను నా భార్య యేసుప్రభువును నమ్ముకున్నాము అని చెప్పాడు. ఆయనను సాక్ష్యము అడుగలేదు. ఇప్పుడు ఆ సాక్ష్యము కొరకు ఇంకొల్లు వెళ్ళాలని అనుకోని ఉదయం ఇంకొల్లు బస్ ఎక్కాను. బస్‌స్టాండ్‌లో ఒక చెక్క రిక్షా ఉంది. రిక్షా వద్దకు వెళ్ళి ఏదైనా ఒక క్రైస్తవ ప్రార్థన మందిరము దగ్గరకు తీసుకువెళ్ళు అన్నాను. ఒక పెద్ద మందిరములోనికి తీసుకువెళ్ళాడు. అక్కడ ఎవరూ కనిపించలేదు. వేరొక చోటకి వెళ్ళాము అక్కడ మందిరము తాళము వేసి ఉంది ఎవరు లేరు. రిక్షా అతను మీకెవరు కావాలండి అన్నాడు. కాటికాపరులు ఎక్కడు ఉంటారు? అని అన్నాను. వారుండే చోటు ఇక్కడికి నాలుగు రూపాయలు చార్జీ అవుతుంది అన్నాడు. మరి ఇక్కడ ఇంకొల్లులో అలాంటి వారు యేసుప్రభువును నమ్ముకున్న వారున్నారా అని అడిగాను. మా యింఢ్ల వద్దనే బండ వాళ్ళున్నారు వారిలో 'మోషే' అనే ఆయన పాస్టరుగా పనిచేస్తున్నారు అని చెప్పాడు. అక్కడికి రిక్షా పోనివ్వు అన్నాను. ఊరి వెలుపల స్పిన్నింగ్ మిల్లు ఎదురుగా ఉన్న ఇంటి వద్దకు వచ్చాము. అక్కడ పాస్టరుగారి సాక్ష్యము చెప్తుంటే నేను వ్రాసుకున్నాను.

నా పేరు కత్తుల మోషె. మాది శింగరాయకొండ దగ్గర కరేదు గ్రామము. మా నాన్నగారు కత్తుల అక్కయ్య. మా తాత మా నాన్నను ఇంకొల్లులో మామూలుగా వదిలేసి వెళ్ళిపోయారు. కొందరు రైతులు ఆయనను చాకి విద్యా బుద్ధులు చెప్పించారు. మా అమ్మది చిలకలూరిపేట వద్ద మురికిపూడి. మా నాన్న ఆమెను వివాహం చేసుకున్న తరువాత ఇంటికి పెద్ద కుమారునిగా నేను పుట్టాను. నాకు చెంచురామయ్య అని పేరు పెట్టారు. నాకు ఇద్దరు అన్న దమ్ములు నలుగురు చెల్లెల్లు. 35 సం॥క్రితం దిక్కుమొక్కులేక బూదవాడ గ్రామంలో ఒక సత్రంలో మా తండ్రిగారి కుటుంబం నివాసముండగా ఒక బ్రహ్మణుని ద్వారా యేసు క్రీస్తు గురించి మా నాన్నగారు తెలుసుకున్నారు. తరువాత బూదవాడ గ్రామంలోనే వెంకటేశ్వర్లు అనే టీచరు ద్వారా సువార్త విని రక్షణ పొంది బాప్తిస్మం తానొక్కడే తీసుకున్నాడు.

మాదిగ పల్లె, మాలపల్లెలో ప్రార్థనలకు తిరుగుతుంటే కులస్థులు వెలివేశారు. నన్ను 'రామకూరు'లోనే అప్పర్ ప్రైమరి స్కూల్‌లో పదిలో చేర్చారు. పది చదువుతూ నేను అప్పటి రాడికల్స్‌తో కలసి దేవుడు లేడని నాస్తికత్వంలో ఉండేవాడిని. మా తండ్రి నాకు అనేక సార్లు దేవుని గురించి చెప్తుంటే ఆయనను కొట్టి అవమాన పరిచాను. చివరికి త్రాగుడు, పేకాట, దుర్వ్యసనాలకు బానిసయ్యాను. వివాహం చేస్తే బాగుపడతానని మా మేమమామ తగుర్తి వెంకటేశ్వర్లుగారి పెద్ద కుమార్తె పిచ్చెమ్మతో వివాహం జరిపించారు. 1980లో నాకు వివాహం అయిన్నప్పటికి నా జీవితం ఏమి మారలేదు. అలాంటి పరిస్థితుల్లో నాకు పత్తిపాడులో ఆర్.టి.సి.లో ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌లో సూపర్‌వైజర్‌గా ఉద్యోగం వచ్చింది.

నా భార్యకు సంతానం లేనందున కుటుంబంలో కొన్ని కలతలు వచ్చినవి. నేను వేరొక స్త్రీని వివాహం చేసుకోవా లని అనుకున్నాను. మా మామగారు కాని మా తండ్రిగారు గాని అందుకు ఒప్పుకోలేదు. నేను అందరిని ఎదిరించి నా

భార్యతో విడాకులు తీసుకోవడానికి సిద్ధపడ్డాను. నా భార్యని పుట్టింటి దగ్గర వదలి వచ్చాను. కొన్ని రోజులకి నా భార్య నా వద్దకు వచ్చింది. గ్రామంలో ఉండే పెద్దలను క్రైస్తవ సంఘాన్ని పోగుచేసి నా భర్త నాకు కావాలని పట్టు పట్టింది. అందరు చెప్పిన మాటలనుబట్టి నేను కూడా ఒప్పుకున్నాను. నా భార్య సంతానం కొరకు ఎందరో దేవతలకు మొక్కుకుంది. ఎన్నో వ్రతాలు చేసింది. సోదెలు చెప్పించుకునేది. కాని యేసుప్రభువు అంటే ఒప్పుకునేది కాదు. క్రైస్తవ దేవుడిని ఎగతాళి చేసేది. చివరికి ప్రార్ధనకు వెళ్ళటం మొదలు పెట్టింది. సంతానం కొరకు ప్రార్ధన చేయగా దేవుడు ఆమెకు ఒక పాపను ఇచ్చాడు.

అయినప్పటికి నా జీవితంలో ఏ మార్పు రాలేదు. విపరీతంగా తాగటం, అప్పులు చేయడం, తాగి ఎక్కడ పడితే అక్కడ పడిపోయే వాడిని. నేను పెట్టే భాదలు తట్టు కోలేక మా తండ్రి నన్ను బయటికి పంపివేశాడు. పసిగుడ్డు అయిన శిశువును తీసుకొని నా భార్యతో కలసి పాత ఇనుము వ్యాపారం చేసుకుంటు చిత్తుకాగితాలు ఏరుకుంటు చెట్ల కింద పడుకుంటు శింగ రాయకొండ చేరాను. అక్కడ కూడా నా పాత స్నేహితులు నా మురికి జీవితంలోకి తీసుకెళ్ళారు. సెంటు భూమి కూడా లేని నాకు లక్షరూపాయల దాకా అప్పు ఉంది. అప్పుల పాలై బాకీల వారు ఎప్పుడు ఇంటికి వస్తారో అనే భయపడుతు భార్య బిడ్డను వదిలి ఊళ్ళ మీద తిరుగుతు చిన్న చిన్న దొంగతనాలు చేస్తూ కాలం వెల్లబుచ్చాను.

ఒకనాడు బాగా తాగి వచ్చి స్పృహలేకుండా పడి పోయాను. ఆ సమయంలో నా భార్య నా హీనస్థితికి చూచి నన్ను అసహ్యించుకొని నా బిడ్డను నా పక్కలో పరుండపెట్టి ఆమె ఉరివేసుకోవడానికి ప్రయత్నం చేస్తుంది. ఉరితాడు మీద వేలాడుతున్న ఆమెను దేవుడు జ్ఞాపకంచేసుకొని స్పృహలేకుండా పడిపోయిన నన్ను తట్టిలేపాడు. ఆయన కొట్టిన దెబ్బకు నా ఒళ్ళంతా మంట పుట్టింది. నా కళ్ళ ముందు నా భార్య ఉరితాడుతో వ్రేలాడుతుంది. నేను త్వరగా పరిగెత్తుకు వెళ్ళి ఆమెను దించి కొట్టాను. అందుకు ఆమె నువ్వు మనిషివి కావు మమ్మల్ని అల్లాడిస్తూ అందరిని హింసిస్తున్నావు అని ఏడవడం మొదలుపెట్టింది. అప్పుడు దేవుడు నాకు ఆలోచన శక్తి ఇవ్వగా నా జీవితమంతా ఒకసారి జ్ఞాపకం చేసుకొని నా క్రియలన్నిటిని పరిశీలన చేసుకొనగా, నా మీద నాకే అసహ్యం వేసింది. నేను లేచి శింగరాయకొండ దగ్గరనున్న సోమరాజు పల్లె రైలు పట్టాల దగ్గర పండు కున్నాను. చుట్టు దట్టంగ పొగమంచు కమ్మింది. ఒక గూడ్స్ బండి వస్తుంది. ఎవరో గుర్తు తెలియని మనిషి వచ్చి నా చెయి పట్టుకుని నన్ను ఈడ్చుకుని మా ఇంటి కాడకి తీసుకువచ్చాడు. ఊరి పెద్దలందరు వచ్చి నేను బుద్ధిగా ఉంటానని ప్రమాణం చేయించారు. నా భార్య బిడ్డ కలసి మా తల్లిని మా తండ్రిని, జాకబ్ పాస్టర్‌గారిని పిలిపించారు. పాస్టర్‌గారు 1వ కీర్తన చెప్పారు. మా నాయన దగ్గర బైబిల్ తీసుకొని ప్రతిరోజు ఊరి బయట బైబిల్ చదువుకొనేవాడిని. 30 దినముల తరువాత యోహాను సువార్త 19వ అధ్యాయం చదువుతుంటే యేసుప్రభువు శిలువ శ్రమలు నా పాపముల కొరకు ఆయన హింసించపడ్డాడు అని తెలుసుకొని దాదాపు 7గంటల సేపు ఏడుస్తూ పడిపోయాను.

యేసు ప్రభువుని నా స్వరక్షకునిగా అంగీకరించాను. 1980వ సం॥ డిసెంబర్ 12న బాప్తిస్మం తీసుకున్నాను 2సంవత్సరాలు విశ్వాసిగా ఉండి ప్రభువు పిలుపు మేరకు సువార్తికునిగా మారాను. 1997 వరకు శింగరాయకొండ ప్రాంతంలో ప్రతి ఇంటికి తిరిగి వాక్యంచెప్పాను. నన్ను అందరు పిచ్చి వాడినని అవమానించి ఎగతాళి చేశారు. ఆ పరిస్థితుల్లో ఒంగోలులో సేవచేస్తున్న సహోదరుడు పాల్ పాపారావు గారు నన్నెంతో ఆదరించారు. దేవునిలో బల పరిచారు. క్రైస్తవ సువార్తికులు నన్ను ఎన్నో రకాలుగా అవమానిస్తున్నప్పుడు దేవుడు పాల్ పాపారావు గారి ద్వారా నన్ను బలపరచి నిలబెట్టాడు.

దేవుని దర్శనం ప్రకారం ఇంకొల్లు వచ్చి సేవ ప్రారంభించాను. భైరఘులు,చెంచులు, బుడబుక్కలవారు, యానాధి,ఎరుకలు, మాల,మాదిగ, ముస్లిం, కులముల నుండి ప్రభువుచే పిలువబడిన దాదాపు 100 మంది సభ్యులతో ఇప్పుడు జయకరమైన, ప్రభువుకు మహిమకరమైన సేవ జరుగుతుంది, సేవలో నా భార్య ప్రిస్కిల్లాకు సహకారిగా ఉంది. ప్రభువు నామమునకు స్తోత్రములు

# లోకంతీరు

(పుట్టుక చావు మధ్య సంబరం)

**"నీ చేతిపనియైన నీ ఆకాశములను నీవు కలుగజేసిన చంద్రనక్షత్రములను నేను చూడగా నీవు నరపుత్రుని దర్శించుటకు వాడేపాటివాడు? దేవునికంటె వానిని కొంచెము తక్కువ వానిగా చేసియున్నావు. మహిమ ప్రభావములతో వానికి కిరీటము ధరింపజేసియున్నావు. నీ చేతి పనుల మీద వానికి అధికారమిచ్చి యున్నావు " కీర్తనలు 8:3-6.**

ఈ వాక్యాలను మనం పరిశీలించినట్లయితే దేవుడు మనుష్యుల పట్ల ఎంతటి బాధ్యత కలిగియున్నాడో అర్ధమవుతుంది. **"నీ స్వబుద్ధిని ఆధారము చేసికొనక నీ పూర్ణ హృదయముతో నమ్మకముంచుము, నీ ప్రవర్తన అంతటియందు ఆయన అధికారమునకు ఒప్పుకొనుము. అప్పుడు ఆయన నీ త్రోవలను సరాళము చేయును"** సామెతలు 3:5,6. ఎవరికి వారు తమ స్వంత ఆలోచనల ప్రకారం నడవకుండా హృదయపూర్వకంగా దేవున్ని నమ్మి, వారు చేసే ప్రతి పనిలో దేవుని అధికారానికి ఒప్పుకుంటే అప్పుడు వారు నడవవలసిన దారిలో దేవుడు చక్కగా నడిపిస్తాడు. **"నీకు ప్రయోజనము కలుగునట్లు నీ దేవుడనైన యెహోవానగు నేనే నీకు ఉపదేశము చేయుదును, నీవు నడవవలసిన త్రోవను నిన్ను నడిపించుదును"** 48:17. మనకి ఏది లాభసాటిగా వుంటుందో అది దేవుడు మనకు తెలియజేస్తాడు, అందుకు కావలసిన వనరులన్నీ సమకూరుస్తాడు. **"యెహోవాయందు భయభక్తులు గలవాడెవడో వాడు కోరుకొనవలసిన మార్గమును ఆయన వానికి బోధించును"** కీర్తనలు 25:12. మన మీద దేవునికి పూర్తి అధికారం ఇస్తే ఆయన మన ఆలోచనలని కూడా నియంత్రించి మనం ఏం కోరుకోవాలో కూడా ఆయనే మనకు చెప్తాడు.

దేవుడు మనిషికి ఇచ్చే ప్రాధాన్యతని మనిషి గుర్తించకుండా తన పూర్తి జీవితాన్ని తానే నడిపించుకోవాలనే అపోహతో దేవునికి తన జీవితం మీద ఏ మాత్రం అజమాయిషి ఇవ్వడంలేదు. **'నేను'** అనుకొనే స్థాయి వచ్చినప్పటి నుండి తనకు కావలసినవన్నీ సమకూర్చుకునే పనిలో నిమగ్నమైపోయి, తన జీవితాన్ని భారంగా నడిపించు కుంటు దేవుడు మనిషికి ఇచ్చిన స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తున్నాడు. దేవునికి ఏ మాత్రం విలువ ఇవ్వకుండా, తోటి మనుష్య లకు ఎక్కువ విలువ ఇస్తూ, ఆ మనుష్యుల ద్వారా మెప్పు పొందాలనే తాపత్రయంతో దేవున్ని పట్టించుకోవడం లేదు. ఈ లోకంలో తనకు ఒక స్థాయి సంపాదించుకోడానికి మనిషి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నాడు. ఇతరులు తనను గౌరవించాలని, తనకు ఎంతో విలువ ఇవ్వాలని, ఈ లోకంలో తనకంటూ ఒక గుర్తింపు రావాలని పడరాని పాట్లు పడుతూ దేవుని ప్రేమకు దూరమవుతున్నాడు. దేవుని కంటే మనుష్య లకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం వలన దేవుడు తనకు ఇచ్చిన ప్రాధాన్యతను తనకు తానుగా తగ్గించుకుంటు న్నాడు. ఇతరుల కంటే తాను ఏ మాత్రం తక్కువగా ఉండ కూడదు అన్న భావంతో తగ్గింపు గుణమును తృణీకరించి దేవునికి దూరమవుతున్నాడు.

దేవుడు ఆదాము, హవ్వలకు తినడానికి ఆహారము తప్ప ఇంకేమి ఇవ్వలేదు. వారు దేవుని ఆజ్ఞను అతిక్రమించి

**పుట్టుక**

**దేవుడైన యెహోవా నేలమంటితో నరుని నిర్మించి వాని నాసికా రంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను (ఆది.2:7)**

పాపము చేసి దేవునికి దూరమై, ఏదేను తోటలో ఉండే అర్హత కోల్పోయినప్పుడు దేవుడు వారికి వస్త్రములను ధరింపజేశాడు. మత్తయి సువార్త 6:25లో దేవుడు ఆహారము గూర్చి, వస్త్రములను గూర్చి ప్రస్తావిస్తూ వాటి గురించి చింతించవద్దు అని చెప్పాడు. అయితే నేటి కాలంలో మనుష్యులు దేని గురించి చింతిస్తున్నారు? గొప్పవారు కావడానికి, తమ స్థాయి పెంచుకోవడానికి చింతిస్తున్నారు. **'నేను'** అనుకొనే స్థాయి వచ్చిన తర్వాత మనిషి అన్వేషణ అంతా తన స్థాయి పెంచుకోవడానికే. స్థాయి పెరగటం అంటే తన పొరుగు వారికంటే ఉన్నత స్థితిలో ఉండాలనుకోవడం. తన చుట్టూ నివసించే వారి జీవినశైలికంటే తన జీవనశైలి ప్రత్యేకంగా ఉండాలని కోరుకోవడం. అందుకు తగ్గ ప్రణాళికలు రూపొందిచుకొని దేవుడు తనకు అనుగ్రహించిన ఆరోగ్యాన్ని, తెలివితేటలను వాటికోసం ధారపోసి తన జీవితాన్ని ముగించు కుంటాడు. ఈ లోకంలో తనకు ఏమి అవసరమో తనకు తానే నిర్ణయించు కుంటాడు. ఆహారము కంటే ప్రాణమును, వస్త్రము కంటే దేహమును గొప్పవి కావా? అని దేవుడు అంటుంటే, దేవుడు అనుగ్రహిం చిన తన ప్రాణాన్ని, దేహాన్ని సైతం లెక్క చెయ్యకుండా ఈ లోకాన్ని మెప్పించడానికి వాటిని పణంగా పెడుతున్నాడు.

**చావు**

**ఏలయనగా నేల నుండి నీవు తీయబడితివి; నీవు మన్నే గనుక తిరిగి మన్నైపోదువని చెప్పెను (ఆది.3:18)**

ఈ లోకంలో మనిషి పుట్టిన తర్వాత చనిపోయే వరకు జీవించాలంటే మనిషికి అవసరమైనది ఆహారము ఒక్కటే. ఆకలితో ఉన్నప్పుడు మనిషి ఆహారము గురించి తప్ప ఇంక వేరే ఏమీ ఆలోచించడు. ఆకలే లేకపోతే మనిషకి ఆహారముతో పనిలేదు. అలాంటి ఆకలిని దేవుడు కలుగజేసింది మనిషిని పరీక్షించడానికే. "ఆహారము వలననే గాక యెహోవా సెలవిచ్చిన ప్రతిమాట వలన నరులు బ్రదుకుదురని నీకు తెలియజేయుటకు ఆయన నిన్ను అణచి నీకు ఆకలి కలుగజేసి...." (ద్వితీయో. 8:3). అంటే మనిషి ఆకలిగా వున్నప్పుడు ఆహారము వలన మాత్రమే కాక దేవుడు సెలవిచ్చిన ప్రతి మాట వలన మనుష్యులు బ్రతుకుతారు అని ఆహారానికి ప్రత్యామ్నాయం చూపించాడు. ఆకాశ పక్షులను చూడుడి అవి విత్తవు కోయవు కొట్లతో కూర్చుకొనవు, అయినను మీ పరలోకపు తండ్రి వాటిని పోషించు చున్నాడు, మీరు వాటికంటే బహు శ్రేష్ఠులుకారా? (మత్తయి 6:26) అని దేవుడు చెప్తుంటే. దానిని ఎవరూ అంగీకరించటం లేదు. దేవుడు తన స్వరూపములో తన పోలిక చొప్పున, తన స్వహస్తాలతో సృజించుకున్న మనిషికి మరి నిశ్చయముగా ఆహారమును, వస్త్రములను, తల దాచుకొనుటకు గూడును అనుగ్రహిస్తాడు కదా! వీటి కోసమేగా మనిషి ప్రయాసంతా. మనిషి జీవించడానికి అవసరమైన వాటిని దేవుడు అనుగ్రహిస్తాడు, మరి మనిషి ఎందుకని దేవునికి దూరమవుతున్నాడు? ఎందుకంటే మనిషి తను జీవించటానికి తన ప్రాణమునకు, దేహమునకు అవసరం లేనివాటిని కోరకోవడం వలన. అంటే ఈ లోకంలో తన స్థాయిని పెంచి, ఇతరుల ముందు తనను గొప్పవాడిగా చూపించే విలాసవంతమైన జీవితం కోరు కోవడం వలన మనిషి దేవునికి దూరమవు తున్నాడు.

విలాసవంతమైన జీవితం అంటే తన స్థాయికి తగినంత కంటే ఎక్కువగా వుండా లని కోరుకోవడం. ప్రతి ఒక్కరూ ముందుగా తనకు ఒక సొంత ఇల్లు కట్టుకొని స్థిరపడా లని కోరుకుంటాడు. గుడిసెలో జీవించే వాడు శ్లాబు వేసిన ఒక పక్కా ఇల్లు వుంటే బాగుంటుంది అనుకుంటాడు, పక్కా ఇంట్లో వుండే వాడు, ఇంకా ఎక్కువ గదులు వుండే మేడలో వుండాలని కోరుకుంటాడు, రెండంతస్తులు ఉన్నవాడు నాలుగంతస్తులు కోరుకుంటాడు. ఇంకా ఇంటికి సంబంధించిన వస్తువులు, కార్లు, స్థలాలు, పొలాలు, బంగారం, డబ్బు ఎంత ఎక్కువగా సంపాదిస్తే తన స్థాయి అంత పెరుగుతుంది. కాబట్టి వీటి సంపాదనే ధ్యేయంగా తన జీవితం వుంటుంది.


**(ఇంకావుంది)**

## ఈ నెల ప్రశ్న - మార్చి-2017

**భూమ్మీద ఎక్కువ కాలం జీవించిన వ్యక్తి ఎవరు?**

(ఆదికాండము)

(రెఫరెన్సు తప్పని సరిగా ఉండాలి)




మీ జవాబు ఈ నెల 20వ తేదీ లోపు మీ పేరు, పత్రిక సీరియల్ నంబరుతో 9440217726 నంబరుకి **SMS** ద్వారా పంపించాలి. సరైన సమాధానం పంపిన వారిలో 'లక్కిడిప్' ద్వారా ఒకరిని ఎంపిక చేసి వారికి రూ. 125/-లు విలువ చేసే **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అనే 1000 పాటలు ఉన్న పుస్తకము బహుమతిగా ఇవ్వబడుతుంది. అయితే ఈ అవకాశం **'చందాదారులకు మాత్రమే'**. అనగా చందా చెల్లించిన వారు మాత్రమే ఈ ప్రశ్నకు జవాబు పంపించాలి. 20వ తేది లోపు చందా చెల్లించే వారు కూడా పాల్గొనవచ్చును.

**ఫిబ్రవరి నెల ప్రశ్నకు జవాబు పంపించిన వారు**

1) కె. ఉజ్జీవరాజు, వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లా 2) కె. లక్ష్మిప్రియ, ఒంగోలు 3) బి. ఎస్తేర్‌రాణి, గోగులమూడి, గుంటూరు జిల్లా 4) శ్రీమతి వి.శారాభాయి, భీమవరం, 5) కె. సుభద్ర, విజయ వాడ, కృష్ణాజిల్లా 6) వి. యోహాను, వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లా 7) ప్రత్తి అనిత, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం జిల్లా_జిల్లా 8) యం. విక్టోరియారాణి, యర్రగొండపాలెం 9) టి. చిన్నా, గొల్లపాలెం, మల్కీపురం (మం), తూ.గో.జిల్లా 10) ఎన్. ప్రేమలత, కడప 11) కె. దుర్గాప్రసాద్, రాజమండ్రి12) ఆర్. ఇన్నయ్య, గుంతకల్లు 13) వై.కె.సత్యసారధి, హైదరాబాద్ 14) దయ్యాల సుమన్, రుద్రాంగి, కరీంనగర్ జిల్లా 15) శ్రీమతి జయమ్మలాబాను, గుంతకల్లు

లక్కిడిప్ ద్వారా **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అను పాటల పుస్తకమును బహుమతిగా పొందిన వారు :
**శ్రీమతి బి. ఎస్తేర్‌రాణి, గోగులమూడి, గుంటూరుజిల్లా**

**బైబిల్ క్విజ్ - 26 ప్రశ్నలకు జవాబులు వ్రాసిన వారు :**

1) **కె.సుభద్ర,** కస్తూరిభాపేట, విజయవాడ, కృష్ణా జిల్లా
2) **వి. యోహాను,** వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లా
3) **పి. అనిత,** ఇచ్ఛాపురం, శ్రీకాకుళంజిల్లా
4) **పి. చిన్నారావు,** విజయవాడ, కృష్ణా జిల్లా
5) **యం. సలోమి,** రంగన్నపల్లి, వెలిగండ్ల (మం), ప్రకాశంజిల్లా
6) **టి. సుమలత,** రంగన్నపల్లి, వెలిగండ్ల (మం), ప్రకాశంజిల్లా
7) **టి. రూతమ్మ,** రంగన్నపల్లి, వెలిగండ్ల (మం), ప్రకాశంజిల్లా
8) **బి.ఎస్తేర్‌రాణి,** గోగులమూడి, పెదనందిపాడు(మం), గుంటూరుజిల్లా
9) **కె. ఉజ్జీవరాజు,** వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లా
10) **కె. ఝాన్సి,** సత్యవోలు, రాచర్ల (మం), ప్రకాశం జిల్లా
11) **ఐ. శ్రీలత,** బెంగుళూరు
12) **ఎన్. ప్రేమలత,** తిలక్‌నగర్, కడప, వైయస్సార్ కడపజిల్లా
13) **ఆర్.జయమ్మలాబాను,** గుంతకల్, అనంతపురంజిల్లా
14) **జి.రాజు,** సంతోషపురం, కలిదిండి (మం), కృష్ణాజిల్లా
15) **కె. రేచల్,** నర్సీపట్నం, విశాఖపట్నంజిల్లా
16) **శ్రీమతి వై.కె.సత్యసారధి,** అమీర్‌పేట్, హైదరాబాద్
17) **జి. రోజమ్మ,** పేరాల, వేటపాలెం(మం), ప్రకాశంజిల్లా
18) **టి. చిన్నా,** గొల్లపాలెం, మల్కీపురం (మం), తూ.గో.జిల్లా
19) **ఎస్.రమ్య,** ధవళేశ్వరం, రాజమండ్రి, తూ.గో.జిల్లా

లక్కిడిప్ ద్వారా **"నాజరు"** అను పుస్తకమును బహుమతిగా పొందిన వారు :
**శ్రీమతి వై.కె.సత్యసారధి, అమీర్‌పేట్, హైదరాబాద్**

## బైబిల్ క్విజ్ - 26 జవాబులు

**1.** శెరాయా (ఎజ్రా.7:1) **2.** 220 మంది (8:20) **3.** సాయంత్రపు అర్పణ వేళ వరకు (9:4) **4.** యోనాతాను (10:15) **5.** హకల్యా ( నెహెమ్యా 1:1) **6.** 20వ సం॥ నీసాను మాసములో (2:1) **7.** మెరేమోతు (3:4) **8.** సన్బల్లటు (4:1) **9.** ఆరు గొఱ్ఱెలు (5:18) **10.** మెహేతబేలు (6:10) **11.** నెబుకద్నెజరు (7:6) **12.** ఏడవ మాసపు (8:14) **13.** ఓగు (9:22) **14.** తులము వెండిలో మూడవ వంతు (10:32) **15.** యోవేలు (11:9) **16.** జక్కూరు (12:35) **17.** తూరు (13:16) **18.** 127 (ఎస్తేరు 1:1) **19.** షిమీ (2:5) **20.** హమ్మెదాతా (3:1)

**గమనిక: పోస్టల్ స్టాంప్స్ దొరకనందు వలన బైబిల్ క్విజ్‌లో బహుమతులు పొందిన వారికి పంపడం ఆలస్యం అవుతుంది. దగ్గర్లో ఉన్న వాళ్ళు మా ఆఫీసుకు వచ్చి తీసుకోగలరు లేదా వచ్చే నెలాఖరులోగా అందరికీ పంపిస్తాము**



# అక్షరయజ్ఞం

## బైబిల్ క్విజ్ - 27

ఎస్తేరు 4 నుండి యోబు 13 వరకు



శ్రీమతి కె. ప్రసన్న పరాక్రమ్

1. ఎస్తేరు తన షండులలో ఎవరిని మొర్దెకై దగ్గర పంపించెను? (ఎస్తేరు 4వ అధ్యాయం)
2. హామాను భార్య పేరు ఏమిటి? (5 అ)
3. రాజును చంపాలనుకున్న ద్వారపాలకుల పేర్లు ఏమిటి? (6 అ.)
4. రాజు ముందర నుండు షండుని పేరేమిటి? (7 అ.)
5. ఏ నెల ఏ తేదీన రాజు యొక్క వ్రాతగాండ్రు పిలువ బడిరి? (8 అ.)
6. యూదులు షూషను కోటయందు ఎంతమందిని చంపిరి? (9 అ.)
7. రాజు మొర్దెకైని ఘనపరచిన సంగతి ఏ గ్రంథమందు వ్రాయబడెను? (10 అ.)
8. యోబు యొక్క ఒంటెలను తీసుకొని పోయినది ఎవరు? (యోబు 1 అ.)
9. యోబు యొక్క స్నేహితులు ఎన్ని దినములు అతనితో మాట్లాడకుండా నేలను కూర్చుండిరి? (2 అ.)
10. 'దుర్దశలోనున్న వారికి వెలుగియ్యబడుట ఏల?' అని పలికినది ఎవరు? (3 అ.)
11. 'ఆయన తన సేవకులను నమ్ముట లేదు' అని పలికినది ఎవరు? (4 అ.)
12. ఎన్ని బాధలలో నుండి ఆయన నిన్ను విడిపించును? (5 అ.)
13. 'నేను కోరు దానిని దేవుడు నెరవేర్చును గాక' అని పలికినది ఎవరు? (6 అ.)
14. భూమి మీద నరుల దినములు ఎలాంటివి? (7 అ.)
15. 'భక్తిహీనుని ఆశ నిరర్థకమగును' అన్నది ఎవరు? (8 అ.)
16. భూమి ఎవరి చేతికి అప్పగింపబడియున్నది? (9 అ.)
17. గర్భములో నుండి ఎక్కడికి కొనిపోబడియుందును అని యోబు అన్నాడు? (10 అ.)
18. 'దేవుని గూఢాంశములను నీవు తెలిసికొనగలవా?' అన్నది ఎవరు (11 అ.)
19. వృద్ధుల యొద్ద ఏమి ఉన్నది? (12 అ.)
20. ఆయన సన్నిధికి రాతెగింపని వాడు ఎవడు? (13 అ.)

**-: గమనిక :-**

మీ జవాబులను **SMS/Whatsapp/E-mail** ద్వారా కూడా పంప వచ్చును. **SMS/Whatsapp** ద్వారా పంపేవారు మీ పేరు, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరుతో **"బైబిల్‌క్విజ్ - 27"** అని టైపు చేసి, ప్రశ్న నంబరు, జవాబు, బైబిల్ రెఫరెన్సుతో జవాబులన్నీ ఒకే మేసేజ్‌లో 9440217726 నంబరుకు పంపాలి. **E - mail** ద్వారా పంపేవారు సబ్జెక్ట్ దగ్గర మీ పేరు, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరు, బైబిల్ క్విజ్-27 అని టైపు చేసి ప్రశ్న నంబరు, జవాబు, బైబిల్ రెఫరెన్సుతో 20 ప్రశ్నలకు జవాబులన్నీ ఒకే మెయిల్‌లో holiness.ierf@gmail.comకి పంపాలి. పోస్టుకార్డు లేదా ఎన్వలప్ కవరు ద్వారా జవాబులు (తెల్లపేపరు మీద, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరు, మీ ఫోన్ నంబరు వ్రాసి) పంపదలచిన వారు ఈ నెల 20వ తేదిలోపు **పరిశుద్ధత-బైబిల్ క్విజ్, పోస్ట్‌బాక్స్ నెం.28, ఒంగోలు-523001** అడ్రసుకు పంపగలరు.

**అన్ని ప్రశ్నలకు సరైన జవాబులు వ్రాసిన వారిలో ఒకరికి "గోత్రకర్త" (యాకోబు కథ) అను పుస్తకము (వెల రూ. 50/-) లక్కీడిప్ ద్వారా ఎంపిక చేసి ఉచితంగా పంపబడును**

**సీరియల్ నంబరు**
మరియు మీ
**ఫోన్ (మొబైల్) నంబరు**
తప్పని సరిగా వ్రాయాలి. లేనిచో జవాబులు అంగీకరించబడవు.

## చందాదారుల వివరాలు

| | |
|---|---|
| పాస్టరు కె. సామ్యేల్ రాజేంద్రగారు | రూ. 5,000 |
| కుమారి జయదేవి, గుంటూరు | రూ. 5,000 |
| శ్రీమతి కె. కమలాసామ్రాట్, ఒంగోలు | రూ. 3,000 |
| శ్రీ కె. జోనాతానుగారు, చెన్నై | రూ. 2,000 |
| పాస్టర్ డానియేల్‌గారు, ఒంగోలు | రూ. 1,500 |
| శ్రీమతి పి. అనిత, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం జిల్లా | రూ. 1,200 |
| శ్రీమతి రాణిప్రసాదరావు, రేపల్లె | రూ. 1,000 |
| శ్రీమతి కె. సుభద్ర, విజయవాడ | రూ. 1,000 |
| శ్రీమతి రత్నకుమారి, కరీంనగర్ | రూ. 500 |
| శ్రీ పరుసు వెంకటరావు, బెంగుళూరు | రూ. 500 |
| శ్రీ పి. యేసుబాబు లోకేష్, ఎర్రంపల్లి, ప.గో.జిల్లా | రూ. 500 |
| శ్రీ పి. దేవదానం, నగరంపాలెం, గుంటూరు | రూ. 500 |
| కుమారి లీనా, బెంగుళూరు | రూ. 500 |
| శ్రీమతి మార్తామనోరమ, హైదరాబాద్ | రూ. 500 |
| శ్రీమతి అరుణమ్మ, ఒంగోలు | రూ. 500 |
| శ్రీ వి. యోహాను, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. 500 |
| శ్రీమతి కె.లూధియ, గోగులమూడి, గుంటూరుజిల్లా | రూ. 500 |
| శ్రీమతి వి.శారాభాయి, భీమవరం (ఆగష్టు) | రూ. 300 |
| శ్రీమతి వి.శారాభాయి, భీమవరం (అక్టోబర్) | రూ. 300 |
| శ్రీమతి సువర్ణరత్నకుమారి, విజయవాడ | రూ. 300 |
| పాస్టర్ పి. సత్యానందం, మౌలాలి, హైదరాబాద్ | రూ. 300 |
| పాస్టర్ జి. నల్లయ్య, కందుకూరు, ప్రకాశంజిల్లా | రూ. 300 |
| శ్రీ కె. సురేష్, ఉప్పరపల్లె, కడప జిల్లా | రూ. 300 |
| శ్రీ టి. నాగరాజు, చీమకుర్తి, ప్రకాశంజిల్లా | రూ. 300 |
| శ్రీ కె. ఉజ్జీవరాజు, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. 250 |
| శ్రీ ఆర్. ఇన్నయ్య, గుంతకల్లు | రూ. 200 |
| పాస్టర్ కె. జాన్‌మార్క్, క్రొత్తపట్నం | రూ. 200 |
| శ్రీ టి. చిన్నా, మల్కీపురం, తూ.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీమతి బి. ప్రేమలత, కడప | రూ. 200 |
| శ్రీమతి కె. వాణికుమారి, చీరాల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీ డి. సుమన్, రుద్రాంగి, కరీంనగర్‌జిల్లా | రూ. 200 |
| పాస్టర్ పి. కొర్నేలి, మామిళ్ళపల్లి, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి జి. లీలారాణి, ఒంగోలు, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీ బి. నాగభూషణం, వెంకటగిరి, నెల్లూరుజిల్లా | రూ. 200 |
| శ్రీ పి. దేవదానం, పెదదోర్నాల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| కుమారి కె. లక్ష్మిప్రియ, ఒంగోలు | రూ. 200 |
| శ్రీ కె. దుర్గాప్రసాద్, రాజమండ్రి | రూ. 200 |
| కుమారి యం. విక్టోరియారాణి, యర్రగొండపాలెం | రూ. 200 |
| శ్రీ పి. గిద్యోను, నేరేడ్‌మెట్, హైదరాబాద్ | రూ. 200 |
| శ్రీ కొట్టె కమల్, శ్రీరాంపురం, ఆదిలాబాద్ | రూ. 150 |
| పాస్టర్ జె. జయరాములు, కాకినాడ | రూ. 150 |
| పాస్టర్ ప్రకాశం, నారాయణపురం, వరంగల్‌జిల్లా | రూ. 150 |
| శ్రీ కె.జె. జ్యోతిరాజ్, మార్కాపురం | రూ. 150 |
| శ్రీ పి. ఆనంద్‌సాగర్, కాకినాడ | రూ. 150 |

## పాఠకుల పేజి

'పరిశుద్ధత' పత్రికలో **'పాఠకుల పేజీ'** అనే శీర్షిక ప్రారంభించు చున్నాము. ఈ పేజీ పూర్తిగా పాఠకులకు కేటాయించబడినది. ఈ పేజీలో మీ కుటుంబ సభ్యుల యొక్క పుట్టినరోజు, పెళ్ళిరోజు వేడుకలకు సంబం ధించి వారికి పత్రికా ముఖంగా శుభాకాంక్షలు తెలియజేయ వచ్చును. మీ కుటుంబంలోని యువతీ యువకుల వివాహ సంబంధ సమాచారం అలాగే సువార్త సభల సమాచారం, పదవీ విరమణ సమాచారం, జ్ఞాపకార్ధ కూడికల సమాచారం కూడా పంపవచ్చు. పత్రిక గురించి మీరు వ్రాసే ఉత్తరాలు కూడా ఈ శీర్షికలో ప్రచురించబడతాయి. అయితే ఈ అవకాశం ఉప యోగించదలుచుకునే వారు చందాదారులై ఉండాలి. పత్రికకు కట్టిన చందా మొత్తాన్నిబట్టి వారికి స్థలం కేటాయించబడుతుంది. సంవత్సర చందాదారులకి పేజీలో 1/4, రూ. 500 కట్టిన వారికి 1/2 పేజీ, రూ. 1000 కట్టిన వారికి ఫుల్ పేజీ కేటాయించబడును. రూ. 2000 కట్టిన వారికి టైటిల్ (కలర్) లోపలి పేజీలో 1/2 పేజి. రూ.5000 కట్టిన వారికి టైటిల్ లోపలి ఫుల్ పేజీ కేటాయించ బడును. అయితే ఈ అవకాశం సంవ త్సరంలో ఒక్కసారి మాత్రమే ఉచితంగా ఇవ్వబడుతుంది. ప్రతి నెలా 5వ తేదీ తర్వాత తేదీలలోని సంధర్భాలను మాత్రమే పంపించాలి. ఫోటో ప్రచురించాలంటే మీ ఫోటోని **Whatsapp** ద్వారా 9440217726కి లేదా ఈ-మెయిల్ ద్వారా holiness.ierf@gmail.comకి పంపాలి. పోస్ట్‌లో పంపకూడదు.

| | |
|---|---|
| పాస్టర్ వి.ఎ.యన్.ప్రసాద్, జడ్చర్ల | రూ. 150 |
| పాస్టర్ టి. విజయపాల్, నరసరావుపేట | రూ. 150 |
| శ్రీమతి బి. ఎస్తేర్‌రాణి, గోగులమూడి, గుంటూరు జిల్లా | రూ. 150 |
| పాస్టర్ టి. ఆదాము, శంకవరప్పాడు, ప్రకాశంజిల్లా | రూ. 150 |
| శ్రీమతి బి. కళ్యాణి, బెంగుళూరు | రూ. 150 |
| పాస్టర్ ఎ మత్తయ్య, వినుకొండ, గుంటూరు జిల్లా | రూ. 150 |
| శ్రీ పి. చిన్నారావు, విజయవాడ, కృష్ణాజిల్లా | రూ. 150 |
| శ్రీమతి పి. విజయలక్ష్మి, ఎర్రగొండపాలెం, ప్రకాశం జిల్లా | రూ. 150 |
| పాస్టర్ బి. నెహెమ్యా, చిన్నగంజాం, ప్రకాశంజిల్లా | రూ. 150 |
| శ్రీ టి. సునీల్‌కుమార్, కోవెరపాలెం, నెల్లూరుజిల్లా | రూ. 150 |
| శ్రీమతి వై. కెజియాసత్యసారధి, హైదరాబాద్ | రూ. 150 |
| వి. మేరినిర్మల, మెట్రోపాలిటన్ మిషన్, విజయవాడ | రూ. 150 |
| శ్రీమతి జి. రోజమ్మ, చీరాల, ప్రకాశం జిల్లా | రూ. 100 |
| పాస్టర్ బి. జకర్యా, రావిపాడు, ప్రకాశం జిల్లా | రూ. 100 |

నెట్ బ్యాంకింగ్ ద్వారా డబ్బు ట్రాన్స్‌ఫర్ చేసిన వారు తప్పని సరిగా మాకు ఫోన్ చేసి తెలియజేయాలి. లేనిచో వారి పేరు చందాదారుల లిస్టులో ఉండదు. చందాకట్టిన వారిలో ఎవరి పేరైనా లేనిచో దయచేసి 9440217726 నంబరుకి ఫోన్ చేయమని కోరుచున్నాము